నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 30 జనవరి 2025 పేజీలు 8













# జగన్ పాలనలో రాష్ట్ర ఖజానా ధ్వంసం

**గత అయిదేళ్లు ఏపి ఆర్థిక వ్యవస్థ దివాళా**

**తాకట్టు సీఎంగా చరిత్రలో నిలిచిపోయిన జగన్‌రెడ్డి**

**జగన్ ప్రభుత్వంలో అప్పులకు కూటమి ప్రభుత్వం వడ్డీ చెల్లింపు**

**జగన్ కుటుంబ ఏకంగా రూ.8 లక్షల కోట్లు లూటీ చేసిందని ధ్వజం**

**జగన్ పాలనతో రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని వైనం**

**ఏడాదికి 71 వేల కోట్లు, అసలు చెల్లింపు భారం రూ.1.40 లక్షల కోట్లు**

**ఉమ్మడి ప్రకాశం మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక ఖజానాను ధ్వంసం చేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇద్దరు మంత్రులు, శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధ్వజమెత్తారు. బుధవారం 2019 టు 24 మధ్య వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి చేసిన ఆర్థిక విధ్వంసంపై జిల్లా మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబ శివరావు, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వ రరావు, ఎంఎం కొండయ్య, డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, వేగేశన నరేంద్రవర్మ, దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, వైపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లా డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో జగన్మోహన్‌రెడ్డి పాలన తాకట్టు ముఖ్యమంత్రిగా నిలిచారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి కుటుంబం 8 లక్షల కోట్లు లూటీ చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు




మిగతా 3లో




# బిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇద్దాం

**బాలల హక్కుల చట్టాలపై సదస్సులో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**తన వంతుగా సహకారం అందిస్తా: ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రతి బిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. బాలల హక్కుల చట్టాలపై బుధవారం కనిగిరిలోని ఉర్దూ భవన్‌లో ఎంపిడివోలు, ఎంఈవోలు, సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్‌లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమాలలో స్థానిక శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు, ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలు ఎదిగేలా 'బంగారు బాల్యం' కార్యక్రమానికి రూపకల్పన చేశామ న్నారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపం స్థాయి నుంచి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రథమ స్థానంలో ప్రకాశం జిల్లా ఉండేలా మార్పు తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ దిశగా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టరు ప్రస్తావించారు. బాలికల ఆరోగ్యం, సంతోషం, సురక్షిత, సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో బంగారు బాల్యం కమిటీలను నియమించామన్నారు. విద్యార్థిను ల డ్రాపవుట్స్ నివారించడంతోపాటు బంగారు బాల్యం కార్యక్రమం పై వారికి అవగాహన కల్పించేలా జిల్లాలోని ప్రతి పాటశాలలో ఒక టీచర్ ను నోడల్ ఆఫీసర్ గా నియమించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. బడి మానేసిన వారిని తిరిగి చేర్పించడం, వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు. వివిధ కారణాల వలన బాల్య వివాహాలు జరిగే బాలికలను ముందుగానే గుర్తించి, వారి అవస రాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. అర్హతను బట్టి ఆయా కుటుంబా లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా ఎంపిడివోలు చర్యలు



మిగతా 3లో

# కంభం చెరువు అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**చెరువులో ఎనిమిది కొండలకు అష్టదిగ్గజాలు పేర్లను పరిశీలించాలి**

**విమానాశ్రయం మంజూరుకు ప్రత్యేక చొరవ చూపాలి**

**ఒంగోలులో సంగీత - నృత్య కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపి మాగుంట వినతి**




ఒంగోలు, మేజర్‌న్యూస్: పార్లమెంట్‌సభ్యులతో జరిగిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో భాగంగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు దగ్గర విమానాశ్రయం, ఒంగోలులో మ్యూజిక్, డాన్స్ కాలేజీ, గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం చెరువు అభివృద్ధితో పాటు చెరువులోని ఎనిమిది కొండలకు అష్టదిగ్గజాల పేర్లు పట్టడం గురించి లిఖిత పూర్వకంగా కోరారు. ఒంగోలు దగ్గర విమానాశ్రయం ఏర్పాటుకు ప్రకటన చేసినందుకు ముఖ్యమంత్రికి కేంద్ర విమాన యాన శాఖ మంత్రికి మాగుంట శ్రీనివాసులురెడ్డి కృత్ఞతలు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటపై కేంద్ర నిపుణుల బృందం రాష్ట్ర నాయకులు, అధికారులలో కలిసి 22-01-2025న ఒంగోలు సమీపంలోని అల్లూరు, ఆలూరు మధ్య ఉన్న 657 ఎకరాల స్థలాన్ని పరిశీలిం చడం జరిగిందని, ఇందులో ప్రభుత స్థలం పోను మిగతా స్థలానికి కేవలం రూ. 115 కోట్లు సరిపోతాయని, కేంద్ర పౌర విమానయాన మంత్రిని అధికారులతో సంప్రతించి విమానాశ్రయాన్ని మంజూరు చేయించాలని కోరారు. ఒంగోలు పట్టణం సాంస్కృతిక, ఆధాత్మిక వార సత్వానికి ప్రతీకయని, భారతీయ సంగీత త్రయంలో, ఇద్దరు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కళాకారులు, త్యాగ రాజస్వామి, శ్యామ శాస్త్రి ప్రకాశం జిల్లాకు చెందినవారని, జిల్లాలోని ఔత్సాహిక విద్యార్దులు, కళాకారులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చుటకు సంగీతం, నృత్యం విద్యల కళాశాలను ఒంగోలులో ఏర్పాటు చేయాలని, శ్రీకృష్ణదేవరాయల వారి శకంలో గుండ్లకమ్మ, జంపలేరు నదుల గుండా కంభం, బేస్తవారిపేట మండలాలలోని 19 గ్రామాలలోని 6,944 ఎకరాల ఆయకట్టుతో నిర్మించబడ్డ 'ప్రపంచ వారసత్వ' కంభం చెరువు అభివృద్ధికి రూ 9.585 కోట్లు మంజూరు చేసి, చెరువులో వున్న 8 చిన్న కొండలకు అష్టదిగ్గజాలు అల్లసాని పెద్దన, నంది తిమ్మన, మాదయ మల్లన్న, దూర్జటి, పింగళి సూరన, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణ పేర్లు పెట్టవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వాటి ఏర్పాటు కు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## అగ్ని బాధిత కుటుంబానికి జనసేన నాయకుడు నామన చేయూత



పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: ఖాజీపాలెం గ్రామం లో మంగళవారం రాత్రి కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణ ంగా చెరుకూరి వెంకటేశ్వరరావు రెండు పూరిల్లు సామాన్ల తో సహా దగ్ధమయ్యాయి. మండల అధ్యక్షుడు ద్వారా తెలుసుకొని హుటాహుటిగా ఘటనా స్థలానికి చేరుకొని వెంకటేశ్వరరావుని పరామర్శించి జనసేన పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, బియ్యం అందించారు జనసేన పార్టీ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ. పిట్టల వాని పాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, మెండు నాగ కిషోర్, ఇముడాబత్తుని సుధాకర్, చెరుకూరి నరసింహారావు,మెండు కార్తీక్, అన్సారి, చల్లపల్లి ఏసోబు, జనసేన,బిజెపి, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతలో విద్యార్థుల కీలకపాత్ర




రేపల్లే, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత లో విద్యా ర్థుల కీలకపాత్ర పోషించి గ్రామాలలో పట్టణాలలో పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి రవిచంద్ర కుమార్ సూచించారు బుధవారం స్థానిక ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె జాతీయ సేవా పథకం (ఎన్. ఎస్.ఎస్), ఆధ్వర్యంలో వాలంటీర్లు స్వచ్ఛ భారత్ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సీ రవిచంద్రకుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రా ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించాలని విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రత కు అధిక ప్రాధాన్యత నిచ్చి మంచి ఆరోగ్యానికి పునాదులు వేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్ దాసు, కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఎమ్ బుజ్జి బాబు ,ఎన్. సి.సి ఆఫీసర్ కే బాల గురవయ్య, కెమిస్ట్రీ విభాగ అధిపతి బి.కోటేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందుల వినియోగం తగ్గించాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: పురుగుమందుల వినియోగం తగ్గించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధన రాజ్ అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం, రామా య పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏ.డి ఎ మాట్లాడు తూ రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహి స్తున్నారని తెలిపారు. గ్రామంలో పురుగుమందులు వాడ కుండా సాగు చేసిన శనగ పంటను పరిశీలించారు. కార్య క్రమంలో వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఖాజా బి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రైతులు పరిటాల నాగరాజు, శ్రీరామ్ మూర్తి, పేరయ్య సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓకి ఘన సన్మానం



కొండేపి, మేజర్‌న్యూస్: స్దానిక ఏంపిడిఓగా పనిచేస్తున్న బి.రామాంజనేయులుకి ఉత్తమ ఎంపీడీవోగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకు న్నారు. ఏంపిడిఓ రామాంజనేయులుని గురువారం కార్యాలయం సిబ్బంది పూలమాలతో సత్కరించి దుశ్శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బగళాముఖి ఆలయానికి దేవినేని ఉమా రాక

పిట్టల వాని పాలెం మేజర్ న్యూస్: మండలం లోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు దంపతీ సమేతంగా ఆలయానికి విచ్చే శారు. బుధవారం కుంభమేళా లో మౌని అమావాస్య సంద ర్భంగా ఆలయానికి విచ్చేసి ఆలయంలో గుమ్మడికాయ దీపం వెలిగించి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అమ్మవారి సన్నిధిలో విశేష హెూమాలు నిర్వహించారు. దేవినేని ఉమా మాట్లాడుతూ ఇటువంటి ప్రముఖ క్షేత్రం ప్రాశస్త్యం తెలిసిన వెంటనే నేను రావడం జరిగిందని ఇండియా చీఫ్ జస్టిస్ రావడం కూడా చాలా సంతోషదా యకమని ఇటువంటి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడం అభినందనీయమని తెలియపరి చారు. ఈ సందర్భంగా బాపట్ల, పొన్నూరు, శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు, ధూళిపాళ్ల నరేంద్ర తో మాట్లాడుతూ ఆలయానికి రావాలంటే పొన్నూరు చందోలు రోడ్డు చాలా



అద్వాన్నంగా ఉందని దానిని బాగు చేయిస్తే భక్తుల రాక ఆలయానికి ఇంకా పెరుగుతుందని తెలియపరిచారు. ఆలయానికి సంబంధించి ఎటువంటి అవసరమైన తనని సంప్రదించవచ్చునని ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాకినాడకు చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

## తెలుగు సినీ సాహిత్యసిరి వేటూరి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు సినీ సాహిత్యంలో వేటూరి ఒక కొత్త ప్రభంజనాన్ని సృష్టించారని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయ ంలో జరిగిన వేటూరి సుందర రామమూర్తి 89వ జయంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. వేటూరి నిర్మాతలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా చాలా వేగంగా పాటలు రాసేవారన్నారు. వారు దైవభక్తి, దేశభక్తి అభ్యుద య, విప్లవ, విరహ, శృంగార ఎటువంటి గీతా లైనా అలవోకగా రాసి ప్రేక్షకులను అలరించారన్నారు. సాహితీ



భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ వేటూరి దాదాపు 1800 సిని మాలకు 6000కు పైచిలుకు పాటలు రచించారన్నారు. వారికి 6 నంది పురస్కారాలతో పాటు ఒక జాతీయ పురస్కారం కూడా లభించిందన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు వేటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# కంటిచూపు పెన్షన్ల పునఃపరిశీలన రెండో విడత తనిఖీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో రెండవ విడత విజువల్ స్క్రీనింగ్ టెస్ట్ అసెస్మెంట్ ఫేస్ 2 సామాజిక పెన్షన్స్ పునః పరిశీలన కేంద్రం పరీక్షలు సోమ, మంగళ,బుధ వారం మూడు రోజులు కర్లపాలెం మండల పరిధిలోని కంటి చూపు లోపం సామాజిక పెన్షనర్లకు తనిఖీ నిర్వహించారు. నరసరావుపేట నుండి డాక్టర్ సురేష్ కుమార్, తెనాలి నుండి డాక్టర్ చిన్నమ్మ కంటి చూపు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లకు ఏరియా వైద్యశాల కు సిఫార్సు చేశారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత స్టాఫ్‌నర్స్‌కి ఘన సన్మానం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మంచివారు ఉత్తమ మృదువ అవార్డు గ్రహీత స్వవాభి సేవా తత్వరాలు సహృదయ జిల్లా ఉత్తమ స్టాఫ్ నర్స్ అవార్డు రహిత పి. సుధా లక్ష్మి కి జిల్లా బెస్ట్ ఉత్తమ అవార్డు రావడంతో ఎంతో ఆనందంగా ఉందని నిజాంపట్నం సామాజిక ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ చిన గురువులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈనెల 26వ తేదీ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఉత్తమ అవార్డులో భాగంగా నిజాంపట్నం సామాజిక ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ పి .సుధాలక్ష్మి జిల్లా ఉత్తమ స్టాప్ నర్స్ గా జిల్లా



అధికారులతో గణతంత్ర దినోత్సవంలో బాపట్ల జిల్లాలో ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమెకు మండల కేంద్రమైన నిజాంపట్నం ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం అవార్డు గ్రహీత స్టాప్ నర్స్ పి .సుధాలక్ష్మి కి వైద్యశాల డాక్టర్లు మరియు స్టాప్ నర్సులు, సిబ్బంది కలిసి ఆమెకు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు రహదారి భద్రత నియమ నిబంధనలను పాటించి ప్రమాదా లను నివారించేందుకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమా రి. 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగ ంగా బుధవారం బాపట్ల డ్రైవింగ్ టెస్ట్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాన్ని నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలను నియంత్రించాలని వాహనం నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. రోడ్డుపై అంబులెన్స్ వచ్చినప్పుడు తప్పనిసరి



గా దారి ఇవ్వాలని. మైనర్లకు తల్లిదండ్రులు వాహనం నడుపుటకు ఇవ్వకూడదని అలా ఇవ్వడం నేరమని. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు రవాణా శాఖ వైద్యులు నరేంద్ర అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి తిరుణాళ్ల పై ఒకటిన ఆర్డీఓ సమీక్ష

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వచ్చే నెలలో జరిగే శ్రీ బాల కోటేశ్వర స్వామి (మహాశివరాత్రి) తిరుణాళ్ళ సందర్భంగా వచ్చేనెల 1వ తేదీన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రేపల్లె ఆర్డీవో ఆఫీసు నందు సంబంధిత అధికారులకు ఆర్డీ వో రామలక్ష్మి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరుగు తుంది అని అమృతలూరు మండలం గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ వచ్చేనెల 26వ తేదీ న మహా శివరాత్రి



శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరు ణాళ్ళు జరుగుతుంది. మహాశివరాత్రి సం దర్భం గా విచ్చేసి భక్తులకు ఎటు వంటి అసౌక ర్యం కలగకుండా, భక్తుల కు కావా ల్సిన ఏర్పాట్లపై, తిరుణాళ్ళు ను విజయ వం తం చేయటం కోసం పలు శాఖల అధికా రులతో ఆర్డిఓ రామలక్ష్మి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిం ది అని ఆయన తెలిపారు. కావున సామాన్యత అధికా రులు ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## చొల్లంగి అమావాస్యన వృద్ధులకు వస్త్ర దానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పెద్ద శివాలయం లో బండ్రెడ్డి రజని చొల్లంగి అమావాస్య సందర్భంగా వృద్దులకు అల్పాహారం అందచేసి మహి ళలకు చీర జాకెట్, మగవారికి లుంగీ టవల్ అందచేశారు. ఈ అమావాస్య విశిష్టత ఏంటి అంటే పితృదేవతలను తలచుకుని ఏదయినా దాన కార్యక్రమం చేస్తే సంతోషిస్తారు అని పూర్వికులు చెప్పడం జరిగింది అని వివరించారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభు త్వ ఉత్తర్వుల మేరకు అధికారుల ఆదే శాల మేరకు అన్ని ప్రాంతాలలో తప్పని సరిగా హెల్మెట్ ను అమలు పరచడం జరుగుతుంది అని తెలియజేశారు చందోలు ఎస్సై ఆర్ స్వామి శ్రీనివాస్. ఫిబ్రవరి 1 నుండి తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని అన్నారు.హెల్మెట్ లేకపోతే 1000 రూపాయల వరకు జరి మానా విధిస్తామని అన్నారు. ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతు న్నాయని హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రా ణాలు కోల్పోతున్నారు వాటిని నివారిం చడానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించా లని అన్నారు. ఈ సందర్భంగా పిట్టల వాని పాలెం పాలెం మండల జనులకు ఎస్ఐ శ్రీనివాస్ తెలపడం జరిగింది.

## రోటరీ ఆధ్వర్యంలో 439వ రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 439 వ రక్త దాన కార్యక్రమం బుధవారం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న అద్దంకి మెయిన్ రోడ్డు లో నివాసము ంటున్న కొత్తమాసు లక్ష్మీ కోటేశ్వరమ్మ కు వైద్యులు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమని చెప్పగా, రోటరీ క్లబ్ ఆఫ్ సిం గరకొండ అద్దంకి వారి ఆధ్వ ర్యంలో, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకర రావు అద్దంకి పాత బస్టాండ్ సెంటర్ కు చెందిన చీమకుర్తి వెంకట అజయ్ బాబుని ప్రోత్స హించి రక్త దానం చేయిం చారు. దీంతో చుండూరి మురళీ సుధా`కరరావు ప్రోత్సహి ంచిన 439వ రక్తదానం అయింది. రక్తదాన ప్రోత్సాహ కులు చుండూరి మురళీ సుధా కర రావుని, రక్త దాత వెంకట అజయ్ బాబుని రోటరీ సభ్యులు అభినందిం చారు. కార్యక్ర మంలో రోటరీ అధ్యక్షులు చప్పి డి వీర య్య, కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు, ట్రెజరర్ మలాది శ్రీని వాసరావు పాల్గొన్నారు.

# బిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇద్దాం





**మొదటి పేజీ తరువాయి** తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రతి మహిళా పోలీసు తన పరిధిలోని సచివాలయంలో ఉన్న బాలికల వివరాలతో ప్రత్యేక రిజిస్టరు నిర్వహించాలని కలెక్టరు ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తు కోసం అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో, సమర్ధంగా నడిపే కలెక్టరు జిల్లాకు రావడంపై హర్షం వ్యక్తం చేసారు. గర్భం దాల్చిన దగ్గర నుంచి ప్రసవం వరకు తల్లీబిడ్డ ఆరోగ్యం, ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చూడడం. నవజాత శిశువులకు అవసరమైన టీకాలు, తల్లీబిడ్డకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ఆరేళ్ళలోపు పిల్లలకు అధార్ కార్డుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలు తదితర అంశాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేలా జిల్లా కలెక్టరు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంతో పాటు నియోజకవర్గంలో బాల్యవివాహాలు జరుగకుండా ప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తానని, అధికారు లందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన చెప్పారు. బాల్యవివాహాలు జరుగుతున్నప్పుడు అడ్డుకోవడం కంటే ఆ ఏర్పాట్లను ముందుగానే నిలువరించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.

ఈ దిశగా దృష్టి సారించి పనిచేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, డిఎల్‌డివో శ్రీనివాసరెడ్డి, డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపిడివో హనుమంత రావు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రంలోనే మొదటి సారిగా కనిగిరి లో ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకల మండి (సంత) ని ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

**మోపాడు రిజర్వాయర్ సందర్శన**

కనిగిరి అనంతరం పామూరు మండలలో కలెక్టరు పర్యటించారు. మోపాడు రిజర్వాయర్ ను ఎమ్మెల్యేతో కలిసి ఆమె పరిశీలించారు. రిజర్వాయర్ కెనాల్ వాల్స్ నిర్మాణ పనుల వివరాలను, పురోగతిని ఇరిగేషన్ డిఈఈ విజయభాస్కరరెడ్డి వారికి వివరించారు. ఈ రిజర్వాయర్ కింద ప్రకాశం జిల్లాలో 8 వేల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 4,500 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు చెప్పారు. 2021లో సీపేజ్ వలన రిజర్వాయర్ కట్ట బలహీనమైతే మరమ్మతులు చేశామన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కొండయ్య, డబ్ల్యూయుఏ అధ్యక్షుడు నరసింహయాదవ్ ఉన్నారు. దీనికి ముందుగా పామూరు తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు సందర్శించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ఆర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆరాతీశారు.

# మహిళలు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

## రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలి – ఒంగోలులో అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించిన మేయర్ గంగాడ సుజాత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళలు వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు నిబంధనలు పాటించాలని ఒంగోలు మేయర్ గంగాడ సుజాత అన్నారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా బుధవారం ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల ఆధ్వర్యంలో మహిళలచే ద్విచక్ర వాహనము నడుపునప్పుడు హెల్మెట్ ధరించుటపై ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ గంగాడు సుజాత జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భమంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాల న్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని సూచించారు. ఈ ర్యాలీ ప్రకాశం భవనం నుండి నుండి కోర్టు సెంటర్, పద్మాలయ బేకారి సెంటర్, సాయిబాబా గుడి, కళానికేతన్ సెంటర్, ముంగమూరు జంక్షన్, ఎస్పీ ఆఫీస్, అద్దంకి బస్టాండు, కొత్తపట్నం బస్టాండు మీదుగా మరల కలెక్టర్ ఆఫీస్ సెంటర్ వద్దకు చేరుకొని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నందు పని చేయుచున్న మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు, కానిస్టేబులు, మెప్మా మహిళా ఉద్యోగులు, కాలేజీ మహిళా విద్యార్థినులు, మహిళ ఎన్జీవో నాయకులు, షోరూంలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు, మోటారు వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కె. రామచంద్రరావు, ఎల్ సురేంద్ర ప్రసాద్, జి. భాస్కరరావు, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు యు. ధర్మేంద్ర, భాను ప్రకాష్, ఏవో ఎం. శ్రీనివాసులు రావు, రవాణా శాఖ సిబ్బంది, హోం గార్డులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడిపై అగ్రకుల యువకులు దాడి

## క్షతగాత్రుడుని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని మానేపల్లి గ్రామానికి చెందిన కొండా అశోక్ అనే దళి తుడిపై అగ్రకులస్తులు దాడి చేసి తీవ్ర గాయపరిచారు. యర్రగొండ పాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రు డుని బుధవారం ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు మండాది పీటర్ మాదిగ పరామర్శించారు.జరిగిన తీరును గాయపడిన బాధితున్నీ అడిగి తెలు సుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ కు తరలించారు.ఈ సందర్భంగా మండాది పీటర్ మాదిగ మాట్లాడుతూ పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామానికి చెందిన కొండా అశోక్ దళితుడు.అతను విజయవాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూ టెక్నిషియన్‌గా పని చేస్తున్నాడు.తన బంధువులను చూసేందుకు మానేపల్లి వచ్చాడు.మంగళవారం మానేపల్లి లో హోటల్లో టిఫిన్ చేసేందుకు వెళ్లాడు. ముక్కుకు, తలకు బలమైన గాయాలయ్యాయి. అందుచేత మెరుగైన



వైద్యం కోసం ఒంగోలులోని రిమ్స్ కు తరలించారు. అయితే ఇప్పటి వరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కొండా అశోక్ పై దాడి చేసిన అగ్రకులస్తులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో దళితులను సమీకరించి యర్రగొండపాలెం పట్టణంలో ధర్నా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు ముటుకూరి రాజ్ కుమార్, కృషయ్య అచ్చిబాబు, మోషేతో పాటు మానేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్ర ఖజానా ధ్వంసం

**మొదటి పేజీ తరువాయి** పెట్టారని మండిపడ్డారు. జగన్ తీరుతో రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందన్నారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన జగన్ ఏపీని నాశనం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించిందన్నారు. జగన్‌రెడ్డి చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే పెద్ద గుదిబండగా మారిందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కూటమి ప్రభుత్వం జగన్‌రెడ్డి చేసిన అప్పులకు బకాయిలు చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం 1.40 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ప్రభుత్వానికి అసలు వడ్డీ గుదిబండలా మారాయన్నారు. గడచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు.

**జగన్ పెట్టిన బకాయిలు ఇలా....**

డిగ్రీ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు 2,832 కోట్లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ రూ. 450 కోట్లు, చిక్కీలు, కోడిగుడ్లు రూ.256 కోట్లు, వసతిదీవెన రూ. 989 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు. 20,000 కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు. 19,000 కోట్లు, గృహ నిర్మాణం బకాయిలు 7,800 కోట్లు, ఉపాధి హామీ బకాయిలు 2,100 కోట్లు ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయన్నారు. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టిన దాఖలాలు లేవన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి చేతివాటం చూపించారని మండిపడ్డారు. అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని, భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ అనుమతులు ప్రతీ దాంట్లో ఆశ్రితపక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన మహా ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్‌మీటర్ల కొనుగోళ్లు, చివరకు రేషన్ బియ్యంలో కూడా చేతివాటం చూపారని,చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడన్నారు.

**జగన్ లూటీ ఇలా...**

లిక్కర్ కమీషన్‌కు 1,05,000 కోట్లు, 22(ఏ), ఆసైన్డ్‌భూముల కుంభకోణం రూ. లక్ష కోట్లు, ఇండోసోల్ (జగన్ బినామీ) కుంభకోణం 75 వేల కోట్లు, జి.జి.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం రూ.50 వేల కోట్లు, టీడీఆర్ బాండ్ల కుంభకోణం రూ.50 వేల కోట్లు, విశాఖ భూముల కుంభకోణం రూ.40 వేల కోట్లు, ఇసుక దోపిడీ -రూ.60 వేల కోట్లు, ఎర్రచందనం కుంభకోణం రూ.25 వేల కోట్లు, గ్రావెల్ దోపిడీ రూ.22 వేల కోట్లు, సిలికా, బీచ్ లాండ్, క్వార్జ్ దోపిడీ రూ. 17 వేల కోట్లు, గంజాయి, డ్రగ్స్ వాటా 37 వేల కోట్లు, ప్రభుత్వ కొనుగోళ్లలో కమీషన్లు రూ.16 వేల కోట్లు, కూకట్‌పల్లిలో 11 ఎకరాలు, లేపాక్షి భూములు 15 వేల కోట్లు, స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు, తదితరాల్లో రూ.15 వేల కోట్లు, కోవిడ్ మందులు, కిట్ల కొనుగోళ్లలో రూ.14 వేల కోట్లు, భారతి సిమెంట్ దోపిడీ రూ.12 వేల కోట్లు, రేషన్ బియ్యం కుంభకోణం రూ.7 వేల కోట్లు, ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం రూ.7 వేల కోట్లు, బైజూస్, విద్యాకానుక, నాడు-నేను రూ.4,500 కోట్లు, పోర్టుల్లో రూ.4 వేల కోట్లు, సాగునీటి ప్రాజెక్టుల్లో కమీషన్లు రూ.2,500 కోట్లు, సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడీ రూ.1,600 కోట్లు, అమూల్ కమీషన్ రూ. వెయ్యి కోట్లు, జేట్యాక్స్. రూ.40 వేల కోట్లు, సీబీఐ ఛార్జిషీట్లో నిర్ధారించినవి రూ.43 వేల కోట్లు, సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ రూ.60 వేల కోట్లు, మొత్తం 8,23,600 కోట్లు వివిధ కారణాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు. జగన్ ఆర్థిక విధ్వంసం చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైందని, ప్రజల పాలిట శాపంగా మారిందని దుయ్యబట్టారు. జగన్ విలాసాలు, జల్సాలకు రూ.19.871.35 కోట్లు ప్రభుత్వ ధనం దుబారా చేశారని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు.





షార్టు టెండరు ప్రకటన

శ్రీ బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానము

గోవాడ గ్రామం, అమృతలూరు మండలం, బాపట్ల జిల్లా.

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలం, గోవాడ గ్రామంలో గల శ్రీ బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగు మహాశివరాత్రి సందర్భముగా దేవాలయానికి రంగులు మరియు వైట్ వాష్ పని చేయుటకు రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూళ్ళను దేవస్థానము కార్యాలయము నుండి పొందగలరు.

పూర్తి చేసిన టెండర్ షెడ్యూళ్ళను ది. 06-02-2025 మధ్యాహ్నం 2.00 గంటల లోపు దేవస్థాన కార్యాలయములో గల టెండర్ బాక్స్‌లో వేయగలరు. అదే రోజు సాయంత్రం గం. 4.00 లకు అందరి సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును.

పూర్తి వివరాలకు దేవస్థాన అధికారులను సంప్రదించగలరు.

తేది : 30-01-2025
గోవాడ గ్రామం.

1. రంగులు మరియు వైట్ వాష్ చేయుటకు : రూ. 5,00,000/-
ధరావత్తు : రూ. 5,000/
పని పూర్తిచేయు కాలము : 15 రోజులు

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

# ప్రజల ఇబ్బందులు తీర్చడానికే 'మన ఊరు-మన ఎమ్మెల్యే'



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 9వ వార్డులో 'మన ఊరు -మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో పాల్గొని వార్డులో ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటిస్తున్నప్పుడు ప్రజలు వార్డ్‌లో డ్రైనేజ్ సమస్య అధికంగా ఉందని, చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్టపై నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని, ఆర్టీసీ బస్టాండ్‌లోని మరుగుదొడ్ల వ్యర్థాలు రోడ్లపైకి వస్తున్నాయని ప్రజలు శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్లు ఒక రోడ్డుపై మళ్ళీ లేయర్ వేయడంతో సిమెంట్ రోడ్డు ఎత్తు పెరిగి మురుగు కాలువల్లో ప్రవహించకుండా ఆగిపోతుందని ఈ సమస్యను అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతానని అన్నారు. చెరువు కట్టను కొంతమంది కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్టపై నడవడానికి వీలు లేకుండా పోయిందని త్వరలోనే దీనిపై ఎంక్వయిరీ చేసి సమస్యకు పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మరుగుదొడ్ల నుంచి వ్యర్థాలు రోడ్లపైకి రాకుండా పటిష్టమైన సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకు లు పాల్గొన్నారు. అనంతరం శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి సన్నిధిలో ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి రథసప్తమి వేడుకల గోడ పోస్టర్‌ను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరెవరి నాలుగో తేదీన జరగబోయే రథసప్తమి వేడుకలను రథసప్తమి కమిటీ ఆధ్వర్యంలో గతంలో కన్నా విన్నూతంగా, మిన్నగా వేడుకలను నిర్వహిస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అన్నారు. బుధవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకొని మెరుగైన ఆరోగ్యంతో మెలిగేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్రీడల అభివృద్ధికి రవి నాయుడు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. శారీరక దారుఢ్యాన్ని, ఆరో గ్యంపెంపొందించుకునేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహిం చాలన్నారు. యువత మానసిక ఉల్లాసం కోసం ఏర్పా టు చేసిన ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ సందర్శిం చానని, క్రీడా వికాస కేంద్రాలను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పరుస్తున్నాయని రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో వివిధ ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియంలో పెద్ద ఎత్తున నిర్మించిన ఘనత తెదేపా ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయం లో యూత్ ఫిట్నెస్ కోసం జిమ్‌లను ఏర్పాటు చేయడంపై రవి నాయుడు ఏలూరిపై ప్రశంసలు కురిపించారు.

# స్యూర్య కథనానికి స్పందన



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన'' గ్రామ నడిబొడ్డున డంపింగ్ యార్డ్'' అనే వార్త ఎఫెక్ట్ తో గ్రామ పంచాయతీ అధికారు లో కదలిక వచ్చింది. పంచాయతీ కార్యదర్శి ఈ .విజయబాబు దగ్గర ఉండి పంచాయతీ సిబ్బందితో చెత్తను తొలగించి చుట్టుపక్కల వారికి చెత్త వెయ్యొద్దు అని నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో వాడుకునే చెత్తను రోడ్డుపైన ఖాళీ స్థలాల్లో వేయరాదు. మీ పరిసర ప్రాంతాలను మీరు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాసిన సూర్య పత్రిక యాజమాన్యాన్ని, సూర్య విలేకరులను ఆయన అభినందించారు. పత్రికా విలేఖరులు సమస్యల గురించి రాసినప్పుడే మా దృష్టికి వస్తాయి మేము ప్రజలకు మంచి చెయ్య కలుగుతాం అని ఆయన అన్నారు. స్థలం యజమానికి కూడా త్వరలో నోటీసులు ఇస్తామని ఆయన తెలిపారు.

# ప్రపంచ దేశాలు గర్వపడేలా 'ఇస్రో'



దర్శి, మేజర్‌న్యూస్: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రపంచ దేశాలు గర్వపడేలా శ్రీహరికోట నుండి బుధవారం జిఎస్ఎల్ వి-ఎఫ్15 నావిక్2ను 100వ ఉపగ్రహాన్ని అంతరక్షంలోకి దిగ్విజయంగా పంపించి ఘన విజయాన్ని సొంతం చేసికొన్న సందర్భాన్ని పురస్కరించుకొని, దరిశి మండలంలోని తూర్పు వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఎగ్జిక్యూటివ్ మెంబరు కపురం శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి 350 మంది విద్యార్థులందరూ కలసి ఘనంగా విజయోత్సవ సంబరా లు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపా ధ్యాయులు ప్రకాష్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసా దు,కపురం శ్రీనివాస రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులందరూ ఈ పర్వదినం సందర్భంగా మిఠా యిలు పంచుకొని జయహో భారత్ అనే నినాదాలు చేస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యదూరమైన ఆరోపణలు చేసే వారిపై చర్యలు



చీరాల, మేజర్‌న్యూస్: ఉదేశ్య పూర్వకంగానే తమపై చీరాల మండలం ఈపురుపాలెం గ్రామానికి చెందిన పరిశా మురళీ ప్రసాద్ దంపతులు సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ భూకబ్జాలకు పాల్పడినట్లు, బెదిరింపులకు పాల్పడినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని చీరాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్యామ్ బాబు, పంచుమర్తి వెంకట సాయి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పై కావాలనే భూకబ్జాలకు, బెదిరింపులకు తాము పాల్పడినట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదు చేయడం పై చీరాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్యామ్ బాబు ,పంచుమర్తి వెంకట సాయి బాబు స్పందించారు. ఈక్రమంలో బుధవారం పొలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము ఇరువురం కలిసి 2011 సంవత్సరంలో నాశన చంద్రశేఖర్ వద్ద 65 సెంట్ల (పొలం) భూమిని ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొను గోలు చేయడంతో పాటుగా ఆ భూమిపై సర్వ హక్కులు కలిగిన నాశన చంద్రశేఖర్‌తో పాటుగా ఆభూమిపై హక్కు కలిగిన అతని కుమారుల నుంచి చట్టప్రకారం రిజిస్టేషన్ సైతం చేయించుకున్నా మన్నారు. అప్పటినుండి తాము ఆ పొలంలో వ్యవసాయం చేసుకుంటునామన్నారు. అయితే ఇటీవల కాలంలో పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారి అటుగా నిర్మాణం జరుగుతున్న క్రమంలో అటువైపు భూమి రేట్లు విపరీతంగా పెరగడంతో తమ సొంతమైన ఆ పొలాన్ని జాగ్రత్త చేసుకొనే క్రమంలో పెన్సింగ్ వేస్తున్న క్రమంలో పిర్యాదుదారులైన పరిశా మురళీ ప్రసాద్ దంపతులు ఎలాగేనా ఆభూమిని దక్కించుకో వాలనే ఉదేశ్యంతో పెన్సింగ్ ను అడ్డుకోవడంతో పాటు పొలంలో సాగుచేసిన మొక్కలను తీసివేసి, తమపైనే దౌర్జన్యానికి తెగబడ్డారన్నారు. అలాగే మాకు సొంతమైన పొలంలో రేకుల షెడ్డు నిర్మించే క్రమంలోను గొడవలు సృష్టించారన్నారు. అయితే ఈ వరుస గొడవలు, నిర్మాణాలను అడ్డకోవడం పట్ల తాము సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటుగా తాము సైతం గతంలోనే తమ సమస్యలను పరిష్కరించమని కోరుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పిర్యాదు చేశామన్నారు. తమ వద్ద ఈభూమి ( 65 సెంట్ల పొలానికి ) సంబందించిన ఒరిజినల్ దృవీకరణ పత్రాలు ఉన్నాయని, తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న పరిశా మురళీ ప్రసాద్ దంపతులు ఉదేశ్యం పూర్వకంగానే నకిలీ ధ్రువీకరణ పత్రాలతో తమపైనే అసత్యమైన అభియోగాలను చేయడంతో పాటుగా అవేక నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఉన్నతాధికారులను సైతం తప్పుద్రోవపట్టిస్తున్నారని ఆరోపించారు. ఇక ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆ 65 సెంట్ల (పొలం) భూమి చట్ట ప్రకారం ఎవరిదో తేల్చి తమకు న్యాయం చేయాలనీ కోరుతున్నామన్నారు .ఇదే క్రమంలో చట్ట వ్యతిరేకంగా నకిలీ పత్రాలతో ఉన్నతాధికారులను తప్పుద్రోవ పట్టించిన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమేండ్ చేశారు.

# మంత్రి పార్థసారధిని కలిసిన ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అమరావతిలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని కలసి మార్కాపురం పట్టణంలోని ఇందిరమ్మ ఫేజ్ -1, ఫేజ్-2 గృహాల సముదాయాలలో మౌలిక సదుపాయాలైన మంచినీరు, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ కల్పనకు 33 కోట్ల రూపాయల అంచనాలు తయారుచేసి ఇవ్వడం జరిగింది. త్వరలోనే దీనికి ఆమోదం రానున్నది. ఎన్నో సంవత్సరాల నుండి మూలనపడ్డ ఇందిరమ్మ ఫేజ్ -1, ఇందిరమ్మ ఫేజ్ -2 గృహ సముదాయాలకు మహర్దశ పట్టనుంది.

# శ్రీ ప్రసన్న కాలభైరవ దేవస్థానంలో విశేష పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట హైవే సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి వారి ఆలయంలో బుధవారం ఉత్త రామాయణం మొదటి అమావాస్య పుష్య బహుళ అమావాస్య సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. అమావాస్య సందర్భంగా వచ్చి న భక్తులందరికీ నాదేళ్ల అశ్విని మానేశా హరిణి వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

# జగన్ జల్సాలతో రాష్ట్రం అప్పులపాలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసింది అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ జల్సాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శిం చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చేనాటికి జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి 1,40,000 కోట్ల రూపాయలు ప్రజలకు చెల్లిం చకుండా బకాయి పెట్టారని చెప్పారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బిల్లుల కాంట్రాక్టర్లుకు చెల్లించాల్సిన బిల్లులు, ఉపాధి హామీ పథకం చెల్లింపులు ఇతర బిల్లులు కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా రూ.1,40,000 కోట్ల రూపాయల పెండింగ్ పెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో జగన్ చేసిన అప్పులు తీర్చుకుంటూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాన్ని మురళీధరరావు, వడ్డీ వారి పాలెం గ్రామ సర్పంచ్ వడ్డే లక్ష్మోజి, ప్రముఖ న్యాయవాది టిడిపి నాయకులు అనగాని శ్రీనివాసమూర్తి, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చేనేతల పురోగతికి ముద్రలోన్లు మంజూరు చేయండి



బాపట్ల, మేజర్‌న్యూస్: చేనేత కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. చేనేత కుటుం బాల జీవన పరిస్థితులపై సంబంధిత అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లోని బుధవారం సమావేశం నిర్వహి ంచారు. చేనేతలకు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పా రు. చేనేత వృత్తిలో ఉన్న వారంతా కూలి చాలక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హు లైన వారందరికీ ముందుగా గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. జాయింట్ లైబిలిటీ గ్రూపులు ఏర్పాటు చేసి నేత కార్మి కులను సభ్యులుగా చేర్చాలన్నారు. వారందరికీ రుణ సదుపాయం కల్పించేలా చేనేత జౌళి, బ్యాంకు అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రక్రి య సమర్థంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళి కలు రూపొందించుకోవాలన్నారు. చేనేత పార్క్ అభివృద్ధిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశి ంచారు. పార్క్ ఏర్పాటుతో చేనేత కార్మికు లకు బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. తద్వారా జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. చేనేత ముద్ర పథకం కింద 1,044 మందికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యం గా నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు 870 దరఖాస్తులు నేతన్నల నుంచి వచ్చాయన్నారు. వాటిని తక్షణమే పరిశీలించి అర్హులందరికీ రుణ సదు పాయం కల్పించా లన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు, ఎల్ డి ఎం శివకృష్ణ పాల్గొన్నారు.



## దిశ దినకర్మలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 15వ డివిజన్ సంతపేటలో గనిపినేని లక్ష్మిరాజ్యం దశదినకర్మ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూల చల్లి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## భైరవకోనలో భక్తుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మౌని అమావాస్య సందర్భంగా బుధవారం ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం త్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి నగరేశ్వర స్వామి కాలభైరవేశ్వరస్వామి ఇతర శివలింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు.ఈసందర్భంగా జరిగిన పూజలలో పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పర్యాటకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఒంగోలు లోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వాహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# సామాజిక తనిఖీలో కొత్తపట్నం హైస్కూల్ భేష్




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష పిఎం పోర్షన్ సామాజిక తనిఖీలు కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రికార్డులు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిసింది. రెండు రోజుల పాటు సొసైటీ సోషల్ ఆడిట్ ఎకౌంటబిలిటీ ట్రాన్స్పరెన్సీ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంలో రికార్డులు నిర్వహణ సంతృప్తికరంగా ఉందని డి ఆర్పీ లు హెచ్ఎం ఎం శ్రీదేవికి తెలిపినట్లు సమాచారం. జిల్లాలో 20మంది డిఆర్పీలు 76 పాఠశాలలకు తనిఖీ నిమిత్తం రావడం జరిగింది. అందులో కొత్తపట్నం మండలానికి నలుగురు డిఆర్పీలు సామాజిక తనిఖీల్లో పాల్గొన్నారు. స్టాక్ రైస్, కోడిగుడ్లు, చిక్కీలు రిజిస్టర్లు సక్రమంగా ఉన్నట్లు తేలింది. పారిశుధ్య నిర్వహణ, పాఠశాలలో రన్నింగ్ వాటర్ మౌలిక సదుపాయాలు గుర్తించారు. ఇటీవల మినరల్ వాటర్ అందడం లేదని, డైనింగ్ హాల్ లేదని, విద్యార్థులకు సరిపడా ప్లే మెటీరియల్ లేదని, అదనంగా గ్రౌండ్ అవసరమని, మూడు నుండి ఐదు తరగతుల వరకు విద్యార్థులు బెంచీలు లేక క్రింద కూర్చోవడం జరుగుతుందని పరిశీలించారు. ఈ నివేదికను ఎస్ఎస్ఏఏటి కార్యాలయానికి అందజేస్తామన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుకు కావలసిన అంశాల గురించి ఉపాధ్యాయ సమావేశంలో సేకరించారు. సామాజిక తనిఖీలో డిఆర్పీలు కేసి సుబ్బారాయుడు, వి. సూర్య ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి, ఎస్ఎంసి చైర్మన్ వంశీకృష్ణారెడ్డి, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు పాల్గొన్నారు.

## వివిధ ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల, ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు, వారి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, ఒంగోలు, వారి సిబ్బంది, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, చీరాల, వారి సిబ్బందితో కలిసి ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరములు గురించి గాలించుచూ బుధవారం చీరాల మండలంలో గల వివిధ ప్రదేశాలలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి కొత్తపాలెం గ్రామంలోని పోలేరమ్మ గుడి దగ్గర ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అతని వద్ద నుండి మొత్తం 08 మద్యం బాటిల్ కలిగి ఉన్నాడు. 08 సుమో క్లాసిక్ విస్కీ బాటిల్స్ కలిగి ఉన్నవి అతని ను అదుపులోనికి తీసుకొని ఎక్సైజ్ చట్ట ప్రకారం మద్యం బాటిళ్లు కలిగి ఉండుట, రవాణా చేయటం, అమ్ముట నేరమని తెలిపి అదుపులోనికి తీసుకోవడం జరిగినది. అతని పేరు వివరములు తాళ్లూరి కిషోర్ ఎస్/ఓ బాబు రావు, వయస్సు 36 సంవత్సరాలు, కులం మాదిగ, నివాసం కొత్తపాలెం గ్రామం, చీరాల మండలం, బాపట్ల జిల్లా అని తెలిపారు.

## పరిమితికి మించి ఆటోలో ప్రయాణించరాదు: ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో బుధవారం సాయంత్రం వేములపాడు దగ్గర బైకులను ఆటోలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన ప్రాణ నష్టం జరుగుతుందని హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించిన ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రన్న స్వయం ఉపాధి పథకానికి షెడ్యూల్ సడలింపు: ఎంపీడీవో



వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందించే చంద్రన్న స్వయం ఉపాధి పథకానికి షెడ్యూల్లో మార్పులు జరిగినట్లు వేటపాలెం ఎంపీడీవో వై.రాజేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు బీసీ వర్గానికి, ఓసీలలో ఎకనామికల్ వీకర్ సెక్షన్ వారికి, కాపులకు స్వయం ఉపాధి కొరకు ఆన్లైన్ వెబ్ అప్లికేషన్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకం క్రింద లోన్ సదుపాయంతో పాటు లబ్ధిదారునికి సబ్సిడీ లభిస్తుంది అన్నారు. ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 7 లోపు ఓబిఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వెనుకబడిన తరగతుల లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పథకాల అమలుకు సంబంధించి నమోదైన అర్జీదారులు స్థాపించిన యూనిట్లను ఫిబ్రవరి 14 లోపు పరిశీలన చేయడం జరుగుతుందని, ఆమోదించబడిన యూనిట్లను ఆర్థిక రుణ సహాయంతో పాటు సబ్సిడీ సర్దుబాటు మార్చి 9 లోపు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

### తహసీల్దార్‌కు జర్నలిస్టుల వినతి



పొదిలి, మేజర్‌న్యూస్: కొంతకాలంగా మండలం లో జర్నలిస్టుగా పనిచేస్తున్న తమకు నివేశితస్థలాలు మంజూరు చేయాలని పలువురు జర్నలిస్టులు కోరారు. ఆ మేరకు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డిని కలిసి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన తహసిల్దార్ అతి త్వరలోనే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో జర్నలిస్టు మిత్రులు తహసిల్దారకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తహసిల్దారును కలిసిన వారిలో వడ్డే వేణు, షేక్ హబీబుల్లా, షేక్ అహ్మద్, రామకోటి రెడ్డి, ముల్లా బడే తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి: ఎస్ఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ వై.నాగరాజు కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం మండలంలోని సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను ఎస్ఐ తెలియచేశారు. ప్రతి గ్రామంలో రెండు, మూడు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్‌లని ఎస్ఐ కోరగా పది రోజులలో ఏర్పాటు చేస్తామని సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



పొదిలి, మేజర్ న్యూస్: ఓబీఎం ఎంఎస్లో భాగంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీలోపు స్వయం ఉపాధి రుణాలకు పోర్టల్లో దర ఖాస్తు చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ డి శ్రీనివాసులు తెలిపారు. ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు దరఖా స్తులు పరిశీలిస్తారని.. 12 నుంచి 14వ తేదీ వరకు అధికారులు, కమిషనర్లు బ్యాంకర్లు సంయుక్త పరిశీలన చేప డతారని పేర్కొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఫిబ్రవరి 21 నుంచి 23వ తేదీ వరకు కలెక్టర్ వద్ద ఆమోదం తీసుకోనున్నట్లు తెలిపారు. 26 నుంచి 28వ తేదీ వరకు బ్యాంకర్లకు రాయితీ విడుదల. మార్చి 6 నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు రుణం విడుదల చేయనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: డాక్టర్ టి.వెంకటేశ్వర్లు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయ పాలన పాటించాలని, అనారోగ్య సమస్యలతో వస్తున్న వారి పట్ల ఆప్యాయంగా ఉండాలన్నారు. హాస్పిటల్‌కి వచ్చే రోగులకు అవసరమైన అందుబాటులో ఉన్న అన్ని పరీక్షలను చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డ్స్, ల్యాబ్, ఫార్మసీ  పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. అలాగే కాన్పుల సంఖ్య పెంచాలని ఎక్కువ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలకు తెలియపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక డాక్టర్  శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఈఓ కే.చంద్రశేఖర్ బాబు, వి.సుశీలమ్మ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వికలాంగులకు పరికరాల గుర్తింపు శిబిరం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, వెలిగండ్ల, పామూరు, చంద్రశేఖరపురం, పీ.సీ.పల్లి, హనుమంతునిపాడు మండలాల్లోని వికలాంగులు కొరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో వికలాంగులకు కావలసిన పరికరాల గుర్తింపు శిబిరం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) ఈ నెల 30వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి మూడు గంటల వరకు జరుగుతుందని వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లిఖార్జునరావు తెలిపారు. .ఈ శిబిరంలో వికలాంగులకు అవసరమైన మూడు చక్రాల సైకిల్, త్రీ వీలర్ బ్యాటరీ బండ్లు, చంక కర్రలు, చేతి కర్రలు, వాకర్లు, వీల్ చైర్లు, చెవిటి మిషన్లు, అందులకు చేతి కర్ర లు,రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు, ఈ క్యాంపులో గుర్తించడం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి హాజరయ్యేవారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, పాస్ ఫోటోలు, ఫోన్ నెంబర్‌ను తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు.

## వీరరాఘవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో బుధవారం తై అమావాస్య సందర్భంగా వీరరాఘవ స్వామి వారికి విశేష అర్చన కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు స్వామి వారిని దర్శిం చుకొని పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి తీర్థప్రసాదా లు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి చిన్ని కృపారావు ఆధ్వర్యంలో జరిగింది.

## టిఐఎస్‌లో వివరాలు సరిచూసుకోండి: డీఈవో పురుషోత్తం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం అప్డేట్ చేసుకొనుటకు అవకాశం కల్పించారు కావున ఎవరైనా తప్పులు సబ్మిట్ చేసినట్లయితే మరల ఇప్పుడు అప్డేట్ చేసుకోవాల్సిందిగా బాపట్ల జిల్లా విద్యాశాఖదికారి శ్రీరామ్ పురుషోత్తం తెలియజేశారు.

# క్రీడలతో మానసిక దృఢత్వం పెంపు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నెహ్రూ యువ కేంద్ర, దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు, బ్లాక్ ప్రతినిది శ్రీధర సాయి సుబ్బారావు ఆధ్వర్యంలో బ్లాక్ క్లస్టర్ లెవెల్ వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, స్లో సైక్లింగ్  క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఎన్వైకే జిల్లా యువజన అధికారి కమల్ సా, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కాలం రాజు రామకృష్ణ పలువురు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ యొక్క క్రీడల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు స్పోర్ట్స్ కిట్స్, మెడల్స్ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించే దానిలో భాగంగా బ్లాక్ లెవెల్‌లో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని యువకులను ఉత్తేజపరిచి నూతన చైతన్యాన్ని పెంపొందించి క్రీడ ఆసక్తిని పెంపొందించి క్రీడాకారులను గుర్తించాలని తద్వారా వారిని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి, పిఈటి కృష్ణ, పలు కళాశాలల పీడీలు, ఎంటిఎస్ నాగరాజు, హరి, క్రీడాకారులు  రామకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకల సంతలో కొనుగోలు అమ్మకాలు ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం కనిగిరి సమీపంలోని పొగాకు బోర్డు ఎదురుగా ఇటీవల ప్రారంభించిన గొర్రెలు, మేకల సంతలో బుధవారం కొనుగోలు అమ్మకాలు ప్రారంభించినట్లు ప్రకాశంజిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సంత ఆవరణలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గొర్రెలు మేకల పెంపకదారులతో మాట్లాడి సంతలో వసతులు క్రయవిక్రయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తోడేటిగోపి మాట్లాడుతూ కనిగిరి గొర్రెల మేకల మార్కెట్ యార్డు నందు ప్రతి బుధవారం కొనుగోలు అమ్మకాలు నిర్వహిస్తారని జీవాల పెంపకందార్లకు అన్ని వసతులు కల్పించినట్లు దళారులు లేకుండా రైతులు స్వచ్ఛందంగా వ్యాపారం చేసుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని తెలిపి గొర్రెలు మేకల పెంపకందార్లతో సరదాగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తోడేటి గోపి, పశుసంవర్ధకశాఖ అధికారులు, మాజీ ఎంపిపి తోడేటి పెద అల్లూరయ్య, నంబుల కొండయ్య, కె.వెంకటకొండయ్య, వివిధ మండలాల నుండి గొర్రెల పెంపకదారులు పాల్గొన్నారు.

# టిడిపి వార్డు మెంబర్ మన్నం వెంకటేశ్వర్లు పువ్వాడి మృతికి నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారి పల్లి గ్రామానికి చెందిన టిడిపి ఒకటవ వార్డు మెంబర్ మన్నం వెంకటేశ్వర్లు గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. టిడిపి అయ్యవారిపల్లి తెలుగు రైతు సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. పిట్స్ లక్షణాలు కనిపించడంతో ఒంగోలు కార్పొరేట్ వైద్యశాలలో వైద్య సేవలు పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అయ్యవారిపల్లి  గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనకు ఇద్దరు కుమారులు భార్య కలరు. గ్రామంలో విషాద ఛాయలు  అములుకున్నాయి. మార్నేని రామకృష్ణ, మర్నేని మల్యాద్రి, మన్నం రమణయ్య, దేవరపు మల్యాద్రి, నెలకుర్తి మహేశ్వరరావు, చీమలదిన్నె రవీంద్రబాబు, బాసు శ్రీనివాసులు రెడ్డి, జింకా మధు, చీమలదిన్నె సుబ్బయ్య తదితరులు పాల్గొని భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మైనార్టీ సభ్యత్వాలను వేగవంతం చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు-అద్దేపల్లి సున్నీ మసీదు మత పెద్దలు,కమిటీ సభ్యులు మంగళవారం విజయవాడలో ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఫరూక్ షుబ్లీ ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా షుబ్లీ మాట్లాడుతూ భట్టిప్రోలు మండల పరిధిలో సమితి మెంబర్షిప్ ను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు.షాదిఖానాను త్వరగ  పూర్తి చేసేందుకు,అందుకు తగిన విధంగా నిధులను మంజూరు చేయించాలని ముస్లిం పెద్దలు కోరారు.షుబ్లీ  సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ,ఈ విషయాన్ని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఫరూక్,ఎం డి సలీం, ఇస్మాయిల్,సిరాజుద్దీన్,షేక్ మొహిద్దిన్ భాష,టైలర్ ఇస్మాయిల్,హబీబుల్లాఖాన్(తాలు) షేక్ మొహిద్దిన్,ఇర్ఫాన్ బేగ్,సోయల్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశిబిరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో బుధవారం మండలంలోని చింతపూడు పంచాయతీ కోమటిగుంట్ల గ్రామంలో ఉచిత పశువుల పునరుత్పత్తి పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎదకురాని పశువులను గర్భకోశ సంబంధిత వ్యాధులు గల పశువులను పరీక్షించి చికిత్స చేసినట్లు చూడునిర్ధారణ పరీక్షలు చేసినట్లు డాక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎదకు వచ్చిన గేదెలకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు ఇచ్చినట్లు పశువులకు సన్నజీవాలకు నట్టల నివారణ మందులు వేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పశుపోషకులు గొర్రెల మేకల పెంపకందార్ల సంక్షేమఅభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.రమేష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, వెలిగండ్ల, పామూరు పశువైద్యాధికారులు డాక్టర్ హనుమాన్, డాక్టర్ సాయి, సర్పంచ్ ముప్పాళ్ల సరోజనమ్మ వసంతరాజు, మాజీ సర్పంచ్ ముప్పాళ్ల నరసింహరాజు, నాయకులు పసుపులేటి గురుకృష్ణ, హస్తి వీరాంజనేయులు, గుంటిమడుగు శ్రీనివాసరాజు, పశువైద్య సహాయకులు పందిళ్ళ ఎల్లయ్య, శివనారాయణ, నూర్జహాన్, గౌస్య, వెంకటేశ్వర్లు, నవీన్, వినీత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు



పామూరు, మేజర్‌న్యూస్: పంటల సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పామూరు మండల వ్యవసాయాధికారి కె.రాధా అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తిరగలదిన్నే, తాతాయిపల్లి, దూబగుంట గ్రామాలలో నిర్వహించారు. కంది, శనగ, వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఏఓ రాధ మాట్లాడుతూ వుంది శాతం రైతులు వేలిముద్రలు వేసి ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమం లో ఏఈఓ పి.నాగేశ్వరరావు, విఏఏ అవి నాష్, కళ్యాణ్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్ మండల పరిధిలోని నర్సింగ్ హెూల్ గ్రామంలో పశు వైద్యాధికారి జే.శ్రావణి ఆధ్వర్యంలో ఉచితంగా పశువుల ఆరోగ్య వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో దూడలకు గేదెలు గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందన్నారు. చూడి పశువులకు ఎదకు రానీ, తిరగ కట్టు పశువులను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. మీ ఆరోగ్యం శిబిరంలో 52 మంది పశు పోషకులు లబ్ధి పొందినట్టు హామీ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాతూరి కోటేశ్వరరావు, పాతూరి శ్రీహరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి: కావూరి రమణారెడ్డి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని దేవినూతల, కావూరివారిపాలెం, గవిని వారిపాలెంలోని ధాన్యం కొనుగోలు విషయం మీద ఆయా గ్రామాల రైతులతో నేరుగా పొలంలో ఎంతవరకు వరి కుప్పలు ఉన్నాయని చీరాల నియోజకవర్గ వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి  పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులకు తెలిపిన వివరాలు ప్రకారం ధాన్యం ప్రోక్యుర్ మెంట్ అధికారులు మాకు పై అధికారులు ఇచ్చిన టార్గెట్ ప్రకారం కొనుగోలు చేశాము. టార్గెట్ పూర్తయింది మల్ల వాళ్ళు వస్తే కొంటామని అన్నారు. రైతుల పొలాల్లో 70 శాతం ధాన్యం ఉన్నది కనుక వెంటనే అనుమతులు ఇచ్చి వెంటనే ధాన్యాన్ని కొనవలసిందిగా కోరుచున్నాము. లేనియెడల రైతుల తరపున పోరాడుతామని కావూరి రమణారెడ్డి తెలియజేశారు.

## పొటాసిక్ ఎరువుల వాడకం ద్వారా మొక్కజొన్న అధిక దిగుబడి

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రేణంగివరం , కశ్యపురము గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి రైతులు సాగుచేసిన మొక్కజొన్న , పొగాకు పంటలను పరిశీలించినారు. మొక్కజొన్న పంట 45-60 రోజుల దశలో ఉన్నదని ఈ సమయంలో పొటాసిక్ ఎరువులు వాడకం పంట దిగుబడిపెరుగునని తెలిపారు. స్వచ్ఛంద పంటల బీమా చేయించుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా మీ రైతు సేవ కేంద్ర అధికారులు కలిసి పంట నమోదు చేయించుకోవాలని లేని ఎడల భీమ వర్తించదని తెలిపారు. ఈసమవేశములో ఆర్ ఎస్ కె అధికారి కె.శివాని,మార్కెటింగ్ శాఖ వారు, నాయకులు దూళిపాళ్ల కోటేశ్వరరావు, దూపళ్ల శ్రీనివాసరావు ఇతర రైతులు పాల్గొన్నారు

## పీహెచ్సీలో గర్భిణీలకు వైద్య పరీక్షలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలకు ఆరోగ్యకరమైన బిడ్డలు పుడతారని పిహెచ్సి డాక్టర్ బాల రాజేశ్వరి అన్నారు. బుధవారం మండల కేంద్రం పంగులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బాల రాజేశ్వరి ఆధ్వర్యంలో మండలంలోని గర్భిణీలకు ఓ జి టి టి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాల రాజేశ్వరి మాట్లాడుతూ మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆకుకూరలు కాయగూరలు తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాల రాజేశ్వరి, సిహెచ్ఓ భారతి, హెల్త్ ఎడ్యు కేటర్ అనురాధ ల్యాబ్ టెక్నీషియన్ హరిచంద్రన స్టాఫ్ నర్స్ క్రాంతి, ఫార్మసిస్ట్ పద్మావతి, సూపర్వైజర్ రమాదేవి, హరిబాబు, రాజారెడ్డి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శిద్దా వెంకట సుబ్బారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా బండ్లమూడి, జిల్లా పరిషత్ హైస్కూల్ టెన్త్‌క్లాస్ విద్యార్థులకు శిద్దా సుధాకర్, జయ లక్ష్మి భారతిల చేతుల మీదుగా టెన్త్‌క్లాస్ స్టూడెంట్స్‌కి జామెంట్రీ బాక్సులు అందజేశారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ కాంతారావు, వద్ది శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నూకల సుబ్రహ్మణ్యం, చలువాది వెంకట శివప్రసాద్, ఆలపాటి శ్రీనివాసరావు, మద్ది వెంకట్రావు, రిటైర్డ్ మాస్టర్ దామోదర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తాసిల్దార్‌ను సన్మానించిన గునుపూడి

పొదిలి, మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డిని బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష తదితరులు ఉన్నారు.



## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులకు రీషెడ్యూల్ విడుదల



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిరుపేదల కోసం ఏర్పాటుచేసిన బ్యాంకు లింకేజ్ సబ్సిడీ రుణాలకు గాను బీసీ కార్పొరేషన్ కింద కొమరోలు మండలానికి సుమారు 42 యూనిట్లకు గాను 80 లక్షల మేర సబ్సిడీ రుణాలు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయితే గతంలో షెడ్యూల్ ప్రకారం సాంకేతిక కారణాలవల్ల ఓబిఎంఎస్ఎస్ పనిచేయనందున ప్రభుత్వం తిరిగి రివైజ్ టైం షెడ్యూల్ను ప్రకటించిందని, ఈనెల 30 నుండి ఫిబ్రవరి 7వ తేది లోపు లోపు సచివాలయాలకు వెళ్లి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి బుధవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సబ్సిడీ రుణాలు బీసీలు మరియు ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు ఏర్పాటు చేయబడినాయని, దరఖాస్తు చేసుకోవాలనే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, పాస్బుక్ జిరాక్సతో ఓబిఎంఎస్ఎస్ సైట్‌లో మీ సేవల ద్వారా కానీ, సచివాలయాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు. అలాగే ఎకనామిక్ వీకర్ సెక్షన్ లో ఈ బీసీలకు రెండు, రెడ్డి కులస్తులకు మూడు, కమ్మ కులస్తులకు ఒకటి, ఆర్యవైశ్యులకు ఒకటి కేటాయించడం జరిగిందని, కావున సంబంధిత వ్యక్తులు ఆధారిత పత్రాలతో ఓబి ఎంఎస్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. జనరిక్ మెడికల్ షాపుల కొరకు దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు తప్పక బి ఫార్మసీ పూర్తి చేసి ఉండి ఆ సర్టిఫికెట్ను కూడా అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. మండలంలోని అర్హులైన దరఖాస్తుదారులు సంబంధిత సచివాలయా లకు వెళ్లి దరఖాస్తు ఫారాలను అందజేయాల్సి ఉంటుందని, అలాగే సంబంధిత పూర్తి వివరాలను కూడా సచివాలయ సిబ్బంది ద్వారా సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం మండలంలో పర్యటన



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పూసలపాడు, పందిళ్లపల్లి గ్రామాలలో డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు జరిగిన నష్టాన్ని, ప్రస్తుత కంది పరిస్తితి దిగుబడి అంచనా వేయుటకు వ్యవసాయ శాఖ వారు పంపిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం వారు నియమించిన శాస్త్రవేత్తల బృందం గుంటూరు లాం ఫామ్, కృషి విజ్ఞాన కేంద్రం నుండి శాస్త్రవేత్తల బృందం వచ్చి కంది ప్రధాన శాస్త్రవేత్త ఎం.మోహన్ రెడ్డి, సాంబ శివారెడ్డి, శివారెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం దర్శి నుండి ప్రధాన శాస్త్రవేత్త సంధ్యా రాణి, రమేష్ , కంది పంటను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ మాట్లాడుతూ కంది పంటను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.బాలాజీ నాయక్ సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ , గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, సరస్వతీ, రైతులు పాల్గొన్నారు.

## కమ్మ సామాజికవర్గ పిల్లల విద్యాభివృద్ధికి కృషి



పంగులూరు, మేజర్ న్యూస్: పేద కమ్మ సామాజిక వర్గ పిల్లల విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు కాకతీయ ఫౌండేషన్ నాయకులు గూడూరు సత్యనారాయణ అన్నారు. పంగులూరులో కాకతీయ ట్రస్ట్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ కిచెన్ సెంటర్ వసతి గృహాన్ని సత్యనారాయణ, జగదీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమ్మ సామాజిక వర్గానికి సంబంధించి తల్లి లేదా తండ్రి మరణించిన విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం కాకతీయ విద్యా ట్రస్టు 2025 -26 విద్యా సంవత్సరానికి 6,7,8 తరగతుల విద్యార్థులకు ఉచిత విద్యా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. తమ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య, ఉచిత భోజనం ,కమ్యూనిటీ కిచెన్ సెంటర్, క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళా వాలంటీర్ల బృందం చూపిన నిబద్ధత, సేవాస్ఫూర్తి అందరికీ ప్రేరణ కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో చిలుకూరి శ్రీధర్, లక్ష్మి రత్నకుమారి, శ్రీనివాసరావు, దేవిల పాత్ర కీలకమని చెప్పారు. వారికి ఆయన హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గూడూరు సత్యనారాయణకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ బత్తులు వీరనారాయణ, చిలుకూరి వీరరాఘవయ్య, రాయిని రామారావు, బాచిన చౌదరి బాబు, తలపనేని రామాంజనేయులు, బాచిన రత్నకుమారి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహిళా నాయకులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం

**ఎస్ఐ వేమనకు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు**



పొదిలి, మేజర్‌న్యూస్: ట్విట్టర్ వేదికగా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేటియం కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల టిడిపి నాయకులు ఎస్సై వేమలను కలిసి ఫిర్యాదు చేశారు. టిడిపి మహిళా నాయకులపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ పార్టీ పేటియం కార్యకర్తపై తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కోరారు. ఎస్సైని కలిసిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మహిళా నాయకులు షేక్ షేహనాజ్ బేగం, షేక్ మెహరన్నిసాబేగం, మాదాలవారిపాలెం సొసైటీ డైరెక్టర్ పుట్టా ఏడుకొండలు, బొడ్డు సుబ్బయ్య, వీరిశెట్టి సురేష్, మాజీ ఎంపీటీసీ గాలి ముట్టి నరసింహారావు, డి వెంకట్రావు, రమేష్ తదితరులు ఉన్నారు.

## శాంతి, అహింస ఆచరించడంలో 'గాంధీ' ప్రపంచమంతటా ప్రసిద్ధి: డాక్టర్. మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శాంతి, అహింసను ఆచరించేలా మనసులను ప్రభావితం చేయడంలో మహాత్మా గాంధీ ప్రపంచమంతటా ప్రసిద్ధి చెందారని డాక్టర్ మద్దాలి మాధవరావు కొనియాడారు. బుధవారం శ్రీ అభయ సేవ ఫౌండేషన్ మరియు శ్రీఅభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివో రాజేశ్వరి, చిరంజీవి, మెప్మా ఆర్పీలు అనిత, నాగదేవత, శారద మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీలో జిల్లా సహాయక కార్యదర్శిగా చీమకుర్తికి చెందిన దేవరాజు



చీమకుర్తి, మేజరన్యూస్: ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ లో చీమకుర్తికి చెందిన దేవరాజును సహాయక కాదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ తనను సహాయక కార్యదర్శిగా ఎన్నుకున్న మిగతా జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.చీమకుర్తి లో ఉన్న విద్యార్థులు సమస్యలు గురించి కమిటీ సభ్యులకు తెలియజేసారు.వాటిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు చీమకుర్తి లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి. సంక్షేమ హాస్టల్లలో మంచి నీటి సమస్యలు గురించి తెలియజేస్తూ వాటి పరిస్కారానికై పోరాడతాను పేర్కొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐని సన్మానించిన గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, కలెక్టర్ తమీం అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై వివేమనను బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మైనార్టీ నాయకులు షేక్ యాసిన్, సరైనోడు తదితరులు ఉన్నారు.

## బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో బిసి కార్పొరేషన్ ద్వారా 2024-2025కి స్వయం ఉపాధి పథకం అర్హత కల్గిన వెనుక బడిన తరగతుల (బీసీ) లబ్ధిదారులు, ఆర్థికంగా బలహీనమైన విభాగముల (ఈడబ్ల్యూఎస్) లబ్ధిదారులు ఓబి ఎంఎంఎస్ పోర్టల్‌లో ఈ నెల 30వ తేది నుంచి ఫిబ్రవరి 7వ తేది వరకు ఆన్‌లైన్‌లో నిబంధనలు మేరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో డి.హనుమంతరావు తెలిపారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కంరాజు ఆదిలక్ష్మి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కం రాజు ఆదిలక్ష్మి , వెంకటపతి రాజు ను ఘనంగా సత్కరించిన మంతెన వారి పాలెం పంచాయతీ కార్యదర్శి కే.వసుంధర లక్ష్మి, వీఆర్వో నాగజ్యోతి, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు,యానిమేటరు,ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎంపిడివోకు తెదేపా నేతల సత్కారం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎంపీడీవో బి సింగయ్యకు మణికేశ్వరం గ్రామ తెదేపా నేతలు సత్కరించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ సచివాలయానికి విచ్చేసిన ఎంపిడిఓ సింగయ్యను ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా మరియు మణికేశ్వరం గ్రామానికి చెందిన పలువురు నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బడావలి, మేకల ఆదినారాయణ, మౌలాలి, అబ్దుల్లా, సిద్దయ్య, పెద్దన్న, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కంరాజు ఆదిలక్ష్మి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కం రాజు ఆదిలక్ష్మి , వెంకటపతి రాజును ఘనంగా సత్కరించిన మంతెన వారి పాలెం పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నిల ఉషాకిరణ్(సన్నీ), పి.విష్ణు వర్ధన్ కలసి పూలదండలు పుష్పగుచ్ఛం దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు.

## విద్యార్థినిలకు పెన్నులు పంపిణీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూల్ దగ్గర భారత మాత పూజ, టెన్త్ క్లాస్, ఇంటర్ స్కూల్ పిల్లలకు సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని దాతల సహకారంతో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు 60 మందికి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సహ కన్వీనర్ గోవర్ధని, మండల మహిళా కన్వీనర్ పద్మావతి, మహిళ సహ కన్వీనర్ రమాదేవి, సహ కన్వీనర్ కొండయ్య, మండల కేంద్ర కన్వీనర్ రమణయ్య, ప్రిన్సిపాల్ సుశీల, నాగార్జున, ఖండ ధర్మ ప్రచారక్ అచ్యుతరావు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి





బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల మిళితంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక కసరత్తు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. విద్యా శాఖ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించాలని కలెక్టర్ చెప్పారు. బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులకు చెప్పాలని, అవగాహన కల్పిస్తూ వారిలో స్ఫూర్తినింపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యాబోధనపై ఆసక్తి చూపడం లేదన్నారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమేపి తగ్గుముఖం పడుతుందనే సమాచారం అందిందన్నారు. ఏ అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయులను చైతన్య పరచాలన్నారు. విద్యార్థులలో సామాజిక అంతరాలు తొలగించడం, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాఠశాల ఉండేలా మిళితం చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులలో డ్రాప్ అవుట్స్ పూర్తిగా అరికట్టడానికి ఈ నూతన విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ని గుర్తించి, కళాశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. విద్యార్థులలో సమానత్వంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల మిళితంపై ఇప్పటికే తయారుచేసిన నివేదికను పున పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూలు కులాలకు ప్రభుత్వ భూమిని పంచాలి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని యనమదల గ్రామంలో పల్లె పోగు రాధిక మరియు 50 మంది షెడ్యూల్ కులాలకు చెందిన వారు 19 ఎకరాల 50 సెంట్లు అసైన్మెంట్ భూమిని షెడ్యూల్ కులాల వారు బాగు చేసుకున్న నేపథ్యంలో రెవిన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీ పెట్టించి భూమిని కొలిపించి షెడ్యూల్ కులాల వారికి డీకే పట్టాలు మంజూరు చేస్తామని రెవిన్యూ అధికారులు చెప్పి ఉన్నారు. 2014 సంవత్సరం నుండి 2025 సంవత్సర వరకు ఆఫీస్‌కి తిప్పుకొనుచు కొంత నగదు తీసుకొని నకిలీ రిపోర్టులు కలెక్టర్ దృష్టికి పంపిస్తున్నారనీ తిరుపతిరావు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోనీ షెడ్యూల్ కులాల వారు జిల్లా కలెక్టర్‌కీ విజ్ఞప్తి చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీ ఇంతవరకు వేయలేదు, బాపట్ల జిల్లా కలెక్టర్, ఆర్డిఓ గ్లోరియా పొలాలను పరిశీలించి 50 మంది షెడ్యూల్ కులాల వారికి అసైన్మెంట్ కమిటీ పెట్టించి డీకే పట్టాలు ఇప్పించమని విజ్ఞప్తి చేస్తున్నారన్నారు.

## బగలాముఖిని దర్శించుకున్న వైజాగ్ ఎస్పీ లక్ష్మీనారాయణ



పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయానికి ఈరోజు మౌని అమావాస్య సందర్భంగా వైజాగ్ ఎస్పీ శ్రీ బి లక్ష్మీనారాయణ దంపతీ సమేతంగా విచ్చేసి అమ్మవారి ఆలయంలో గుమ్మడికాయ దీపం వెలిగించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ఈ నరసింహమూర్తి వేద ఆశీర్వచనం జరిపించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

# పార్టీ పటిష్టతే ప్రధాన ధ్యేయం: వరికూటి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేములూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతే ప్రధాన ద్యేయంగా పార్టీ పునర్ నిర్మాణం జరుగుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు తెలియజేశారు, గ్రామ కమిటీల నియామకంలో భాగంగా బుధవారం మండలంలోని కనుమర్రు గ్రామంలో ఆయన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రతి కార్యకర్త జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులను సత్కరించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దాది సుబ్బారావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోగంటి లవ కుమార్,మాజీ జెడ్పిటిసి విష్ణుమొలకల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# రైతుల సమస్యలను ఛాలెంజ్‌గా తీసుకొని పరిష్కరిస్తాం: డిఏవో రామకృష్ణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా డిఆర్సి మీటింగ్ అనంతరం జరిగిన పత్రికా సమావేశంలో పాత్రికేయులు ధాన్యం సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు వాటిలో ఎదురవుతున్న సమస్యలు తెలుపుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. సదరు ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణను వివరణ కోరగా సానుకూలంగా స్పందించి వివరాలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే ప్రయోజనాలను సక్రమంగా వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా రైతులు వ్యవసాయ అధికారులకు సహకరించి ఇ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఈ ఖరీఫ్ సీజన్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండటం వల్ల ఆశించిన స్థాయిలో దిగుబడి సాధించగలిగామని అన్నారు. జిల్లాలోని రైతు భరోసా కేంద్రాలు ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు సమక్షంలో రైతులు ఇ కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటి వరకు కేవలం 32 శాతం మాత్రమే పూర్తయిందని అన్నారు. 50058 ఎకరాలకు చెందిన 14228 మంది రైతులు ఇ కేవైసీ ప్రక్రియ పూర్తి చేశారని, ఇంకా 68 శాతం మంది ఇ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవలసి ఉందని తెలిపారు. ఫిబ్రవరి నెలలోపు ఈ క్రాప్ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల 50 వేల ఎకరాలు సాగు భూమి ఉందన్నారు. దీనిలో ఏడాది ఖరీఫ్ లో రెండు లక్షల 16 వేల ఎకరాల్లో వరి సాగు చేశారని, రెండు లక్షల ఎకరాల్లో ఇప్పటికీ కోతలు పూర్తయ్యాయని తెలిపారు. మరో 16 ఎకరాల్లో వరి కోతలు చేపట్టవలసి ఉందని అన్నారు. ఏడాది మొదటి విడత వచ్చిన భారీ వర్షాలు వరదల వలన నష్టపోయిన 17861 హెక్టార్లలో పంటలు వేసిన 27157 మంది రైతులకు,రూ 44.62 కోట్లు నష్టపరిహారం చెల్లించటం జరిగిందని తెలిపారు. జిల్లాలో రెండవసారి అక్టోబర్లో వచ్చిన భారీ వర్షాల వలన 1395 హెక్టార్లలో 1967 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి రూ 1.47 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరిగిందన్నారు. త్వరలో వారికి నష్టపరిహారం చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తెలిపారని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వ పరంగా రైతుల నుండి అత్యధికంగా ఇప్పటికే 50 వేల మెట్రిక్ టన్నులు దాన్యం కొనుగోలు చేశారని, మరో ఏడు వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగలిగితే జిల్లాలో రైతాంగానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసినట్లు అవుతుందని అన్నారు. ప్రతిఏటా తెలంగాణ ప్రాంతం కన్నా ముందుగా ఆంధ్రాలో దాన్యం దిగుబడులు వచ్చేవని, రైస్ మిల్లర్స్ ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు పై దృష్టి సారించే వారిని,ఈ ఏడాది జిల్లాలో ఆలస్యంగా ధాన్యం దిగుబడి రావటంతో, రైతులు ప్రభుత్వ ధాన్య సేకరణ కేంద్రాల వైపు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాల్లో భాగంగా మాత్రమే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తారని గుర్తు చేశారు.

## వర్ధినేనివారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని వర్ధినేనివారిపాలెం గ్రామం నరసింహనాయుడు కండ్రిక గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తొలుత శనగ పంటను పరిశీలించారు. పంటలో సూక్ష్మ ధాతు లోపాన్ని గుర్తించారు. దాని నివారణకు తీసుకోవాల్సిన మందులు గురించి రైతులకు ఏ విధంగా పిచికారి చేసుకోవాలో అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు. శనగపిండిలో సస్యరక్షణ చర్ల గురించి గ్రామ రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు. రైతులందరూ రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేయించు కోవాలని అలాగే వేలిముద్ర వేసి ఈ కేవైసీ పూర్తి చేసుకో వాలని మరోసారి గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న పంటల భీమా వర్తిస్తుందని దయతని విషయాన్ని గమనించాలని మరోసారి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిణి శ్రీలేఖ, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి కుమార్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ, ఉద్యాన అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, ఉద్యానవన అధికారిణి కుసుమ మండలంలోని పెదగోగులపల్లె, కె.అగ్రహారం గ్రామాల్లో మిరప, కంది, బత్తాయి, వరి పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా కంది,మిరప పంటలలో తెగుళ్ల అధికంగా ఉన్నట్లు గుర్తించి నివారణకు తగిన మందులు పిచికారీ చేయాలని ఏవో రైతులకు సూచించారు. అదేవిధంగా బత్తాయితోటల్లో యాజమాన్య పద్ధతులు పాటించి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యానవన అధికారి సూచించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించిన అధికారులు రబీసీజన్లో పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించి ప్రభుత్వం వ్యవసాయ ఉద్యాన పంటలకు అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన అధికారులు సంపత్ కుమార్, కుసుమ, ఎఇఓ పి.శ్రీనివాసులు, సిబ్బంది వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని అభ్యుదయ నగర్ లో గల సుందరయ్య భవనంలో బుధవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటి, రెండు, మూడు తేదీల్లో నెల్లూరులో జరుగనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈనెల 29న పోలవరం ప్రాజెక్టు వద్ద నుండి బయలుదేరిన జీప్ జాత 31వ తేదీ అద్దంకి రావడం జరుగుతుందని ఈ జీప్ జాతను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అద్దంకి పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రావులపల్లి కోటేశ్వరరావు, కే రఘు చంద్, బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా పురందరదాసుల ఆరాధన మహోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్:కన్నడ పద కవితా పితామహుడు శ్రీ పురందరదాసుల 461వ ఆరాదన ఆరాధన మహోత్సవం అద్దంకి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్ లో గల శ్రీ పురందరదాసుల విగ్రహం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు , శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆద్వర్యంలో అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా పురందరదాసుల విగ్రహానికి పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం ప్రముఖ సాహితీ పెద్దలు పూల మాలలు వేసినారు. ఈ సందర్భంగా చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పురందరదాసుల విగ్రహం అద్దంకి లో స్తాపించటం మా సభ్యులు అందరి పూర్వ జన్మ పుణ్యఫలం అని, పురందరదాసుల కీర్తనలు పండితులకు, పామరులకు అర్ధమగు, అందరూ పాడుకునే రీతిలో రచించడం జరిగిందని చెప్పారు. రిటైర్డ్ ఆర్ జే డి యు దేవపాలన మాట్లాడుతూ పురందరదాసుల విగ్రహం భారతదేశంలోనే 2 వ విగ్రహం మన అద్దంకి లో స్తాపించటం అద్దంకి చరిత్రకు మణిపూసలా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమం ద్వార ఎంతోమంది జానపద కళాకారులను తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు ద్వార ఆద్యాత్మకముగా తీర్చి దిద్దుతున్న చెన్నుపల్లి నాగేశ్వరరావు ఎంతో గొప్ప ఆద్యాత్మిక కళాకారుడు అని అన్నారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, మాట్లాడుతూ పురందరదాసుల అసలు పేరు శ్రీనివాస నాయక్ కాగా అయన వృత్తి రీత్య వ్యాపారి, ఆయనకు నవ కోటి నాయకుడుగా పిలిచేవారని తరువాత జరిగిన స్వామివారి మహిమలతో ఆయనకు ఉన్న యావదాస్తని పేదలకు పంచి పురందరదాసులగా దేశం మొత్తం తిరుగుతూ నాలుగు లక్షల డెబ్బై ఐదువేల కీర్తనలను రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నీలంరాజు నాగేశ్వరరావు, అద్దంకి మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి చెన్నుపాటి రామాంజనేయులు, ఎంఈఓ గోగుల విరాంజనేయులు, ఇడుపుల పాడుకు మల్లయ్య గురుస్వామి, ప్రముఖ కార్టునిస్టు బత్తుల బాలు, జ్యోతి రమేష్ బాబు , మాదాల దానయ్య, బజన పంతులు షేక్ జాన్ సాహెబ్, అత్తులూరి నరసింహారావు, పెద్దిసెట్టి వెంకటాద్రి, పుట్టా విరాంజనేయులు, రామిసెట్టి రవి, జాస్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు అనంతరం దాస సాహిత్య ప్రాజెక్టు బజనమండలి సభ్యులచే బజన కార్యక్రమాలు నిర్వహించారు.

# హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా: డిఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల డిఎస్పీ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ, రూరల్, సర్కిల్ పోలీసులు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల డిఎస్పీ గోగినేని రామాంజనేయులు హాజరయ్యారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ పెట్టుకుని బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నుండి క్లాక్ టవర్ రథం బజార్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పీ గోగినేని రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారుల ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో చుట్టుపక్కల ప్రాంతాలలో తప్పనిసరిగా హెల్మెట్ ను అమలు పరచడం జరుగుతుంది. ఫిబ్రవరి 1 నుండి తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు.వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని అన్నారు.హెల్మెట్ లేకపోతే 1000 రూపాయల వరకు జరిమానా విధిస్తామని అన్నారు. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నాయని హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు వాటిని నివారించడానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు,సర్కిల్ సీఐ హరికృష్ణ,రూరల్ సీఐ శ్రీనివాసరావు, పట్టణ ఎస్సై విజయ్ కుమార్, పట్టణ ఎస్సై చంద్రావతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజసేవలో మన్మధరావు అందరికీ ఆదర్శం



బాపట్ల, మేజర్‌న్యూస్: విజయనగరం కు చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు మాజీ సైనికులు పి మన్మథ రావు వయసులో చిన్న వాడు అయినప్పటికీ సమాజ సేవలో ముందుడటం అభినందనీయం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు కొనియాడారు. భారతదేశానికి రక్షణ వలయంగా సేవలు అందిస్తున్న త్రిదళాలలో ఒకటైన నావికా దళం నుండి రిటైర్మెంట్ అయిన తరువాత కూడా బాధ్యత కలిగిన మాజీ సైనికుడిగా సమాజ సేవ ను కొనసాగిస్తూ తమ నేతాజీ మాజీ సైనిక సంఘం యొక్క వార్షికోత్సవం దినోత్సవం సందర్భంగా 24 వ సారి రక్త దానం చేయటం స్ఫూర్తిదాయకం అని కొనియాడి, ప్రతి ఒక్కరూ మాజీ సైనికుడు మన్మథరావును ఆదర్శంగా తీసుకోవాలి అని ఎంపీటీసీ తాండ్ర సూచించారు.విజయనగరం లోని యూత్ హాస్టల్ లో మాజీ సైనికులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా 24 వ సారి రక్త దానం చేసిన మాజీ సైనికుడు పి మన్మథ రావు కు విజయ బ్లడ్ సెంటర్(విజయనగరం) వారిచే జారి చేయబడిన ప్రశంసా పత్రాన్ని అందజేసి మెమోంటో తో సత్కరించారు.

# యుక్త ధారా పోర్టల్ పై మూడు రోజుల శిక్షణ ముగింపు




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమిషనర్ కార్యాలయము, పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి సంస్థ కమిషనర్ 2024-25 ఆర్థిక సంవత్సరమునకు భాగంగా పనులు గుర్తింపు యూత్ ధారా పోర్టల్ ద్వారా సిబ్బందికి విస్తరణ శిక్షణ కేంద్రంలో డి. నరేంద్ర బాబు ఎస్ పి ఎం(,ఐ%డ%సిడి) సి ఆర్ డి ఆంధ్ర ప్రదేశ్ శిక్షణ కార్యక్రమ మొదటి రోజున జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమము ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కార్యాలయ విభాగం సంబంధించిన జె.వి సునీల్ కుమార్ మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు ఉన్న మూడు శిక్షణ కేంద్రములలో కాళహస్తి, అనంతపురం, బాపట్ల లో ఒకేసారి నిర్వహించారు. బాపట్లలో బుధవారం జరిగిన మూడవరోజు ముగింపు శిక్షణ కార్యక్రమంలో 17 జిల్లాల నుండి హాజరయ్యారు. వీరికి వివిధ అంశాల మీద యుక్తదార్ లో వర్క్స్ ఎలా గుర్తించాలి, రైట్ ప్లేస్- రైట్ వర్క్స్, వర్క్స్ డూప్లికేట్ అవ్వకుండా పనులు గుర్తుంచుకోవడం, రైతులకు ప్లాంటేషన్ గురించి అవగాహన ఇచ్చి రైతులతో పండ్ల తోటలు పెంచుకునే విధంగా ప్రోత్సహించడం, సి ఆర్ డి ఏ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న ఉపాధి హామీ పథకం సిబ్బంది(ఈ సి/టి ఏ)ల కు సర్టిఫికెట్లు ప్రిన్సిపాల్ డి. వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో శిక్షణ విభాగం పర్యవేక్షకులు కె. స్వరూప్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులమైన మాకు న్యాయం చేయండి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలు లోని బౌద్ధ స్తూపం సమీపంలో పడమట శ్రేణిలో సుమారు 25 మంది ఇంటి స్థలాలు కొనుగోలు చేశారు.ఈ స్థలాలకు సంబంధించి ప్రధాన రహదారికి చేరుకోవడానికి దారి మార్గం లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు భట్టిప్రోలు మండల తహాసిల్దారు ఎం శ్రీనివాసరావుకు గతం లో వినతి పత్రం అందజేశారు.ఈ మేర కు గత మంగళవారం మండల సర్వే యర్ స్థలాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆక్రమ ణలో ఉన్న గేటు,టాయిలెట్ రూము లను తొలగిం చాలని వారు కోరారు. లబ్ధిదారులమైన మా పట్ల దయ చూపి రహదారి మార్గం ఏర్పాటు చేస్తే మురుగునీరు పోయేం దుకు మంచినీటి అవసరాల కొరకు,వీధి దీపాల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని వారు ఈ వినతి పత్రములో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 25 మంది ల బ్ధిదారులు పాల్గొన్నారు.

## మణికేశ్వరం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బొమ్మనంపాడు పశువైద్యాధికారి అశోక్ తో కలిసి ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ప్రారంభించారు.ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మూగజీవాలకు వైద్య పరీక్షలతో పాటు శస్త్రచికిత్సలు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు. పశువులు, చిన్న దూడలు,గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందు ఉచితంగా అందజేశారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా టీకాలు వేశారు. పాల ఉత్పత్తి పెంచడం, గొర్రెలు, మేకలు, కోళ్ళ తదితర వాటికి మశూచి నివారణ మందులు కూడా అందిస్తున్నట్లు పశు వైద్యులు తెలిపారు. పశుసంపద, పాడి పెంపకంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నేతలు బడావలి,మేకల ఆదినారాయణ, మౌలాలి, సిద్ధయ్య, బలరామి రెడ్డి, అబ్దుల్లా, అంజనేయులు, వట్టెం కృష్ణ పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, వెటర్నరీ/వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థికి కన్సోలేషన్ బహుమతి




టంగుటూరు, మేజర్ న్యూస్: శ్రీ చైతన్య హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న మద్దిరాల నాగ ప్రజ్వత్‌కు రాష్ట్రస్థాయి జూడో టోర్నమెంట్లో రాష్ట్రస్థాయి క్యాడేట్ విభాగము నందు 50 కిలోల లోపు విభాగమునందు పాల్గొనగా కన్సోలేషన్ బహుమతి, రాష్ట్రస్థాయి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పొందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీ చైతన్ హైస్కూల్ కరస్పాండెంట్ వివి రమణ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వెంకయమ్మ నాగ ప్రజ్వత్‌ను అభినందించారు.

## బాల ఆధార్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ నందు ఐసిడిసి ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో జిల్లా అధికారి కె.ఉమా ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కూడా చిన్న పిల్లలు బాల ఆధార్ వినియోగించు కోవాలన్నారు. తల్లిదండ్రుల బయోడేటా తోటి ప్రతి ఒక్కరూ కూడా బాల ఆధార్ తీసుకోవాలన్నారు. బుధవారం రామన్నపేట పంచాయతీ నందు ఈ కార్యక్రమంకు ఆధార్ అప్డేట్ ఆఫీసర్ మహేష్, అంగన్వాడి టీచర్స్ అనురాధ, అలివేలు, మంగ దగ్గరుండి మరి చిన్న పిల్లలకు ఆధార్ కార్డు తీపించడం జరిగింది.

## లింగోజిపల్లి, ఔరంగాబాద్ గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని లింగోజిపల్లి, ఔరంగాబాద్ గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఉద్యాన అధికారి డి.శ్వేత మాట్లాడుతూ ఫార్మర్ చాట్ యాప్‌ను గురించి ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి రైతు తమ ఫోన్‌లో ఈ యాప్ ప్లే స్టోర్ ద్వారా ఇన్స్టాల్ చేసుకుని మన పొలాల్లోని పంటల తెగులను ఫోటో తీసి ఆ యాప్‌కి అందించినట్లయితే తెగులు లక్షణాలు, ఆ తెగులు సంబంధించి సస్యరక్షణ చర్యల గురించి పూర్తిగా తెలియజేస్తుంది. అదేవిధంగా ఈ యాప్‌లో వాతావరణ సూచన, దగ్గరలో ఉన్నటువంటి మార్కెట్ ధరల వివరాలనుగురించి పూర్తిగా తెలియజేస్తుంది అని రైతులకు తెలియజేస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి స్వరూప, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీమంతు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి యూనిట్లకు దరఖాస్తులు ఆహ్వానం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఉత్తర్వుల మేర ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ లోపు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి కలిగిన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను బీసీ కార్పొరేషన్ కు పంపించవలెనని ఎంపీడీ ఓ ఎస్ వెంకటరమణ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసిఏ(రజక, మంగలి),బిసిబి(గౌడ,పద్మశాలి) బీసీ డీ(యాదవ)ఈ బీసీ(రెడ్డి, కమ్మ,ఆర్యవైశ్య,క్షత్రియ, బ్రాహ్మిణ్)సామాజిక వర్గాల రాయితీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని భట్టిప్రోలు మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎండిఓ తెలిపారు.

# దోమల నియంత్రణకు చర్యలు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా మలేరియా అధికారి గోపీనాథ్ చందోలు పీహెచ్సీ పరిధిలో చందోలు గ్రామంలో రసూల్ పేటలో పర్యటించి ఫైలేరియా కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫైలేరియా వ్యాధిగ్రస్తులను పరామర్శించి వారు తీసుకోవలసిన చికిత్స, ఇంటి వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి తెలిపారు. బోదకాలు మురికి కాలువలు పెరిగే క్యూలెక్స్ దోమల వల్ల వ్యాప్తి చెందుతుందని కావున ప్రజలు తమ మురికి కాలువలను చెత్తా చెదారంతో పూడిక లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ని వీధులలో పర్యటించి లార్వా ఆవాసాలను గుర్తించి ఆశా కార్యకర్తలు చేత అబెట్ ద్రావణం పిచికారి చేయించినారు. గ్రామపంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రధాన కాలువలలో ఉన్న పూడికను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య పర్యవేక్షకులతో రసూల్ పేటలో ఫైలేరియా రక్త నమూనా లను సేకరించి పిహెచ్సి లేబరేటరీలో పరీక్షించి మైక్రో ఫైలేరియా పాజిటివ్ కేసుల ను గుర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి , హెచ్ ఈ ఓ, పి హెచ్ ఎన్, ఆరోగ్య పర్యవేక్షకులు, హెచ్ వి, స్థానిక సచివాలయం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొబ్బేపల్లి హైస్కూల్‌కు అద్దాల బీరువా బహుకరణ



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బొబ్బేపల్లి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు రోటరీ మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు సహకారంతో రూ.20,500ల విలువ గలిగిన లైబ్రరీ బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసం లైబ్రరీ అవసరం ఉందని గ్రహించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అద్దాల బీరువా కావాలని రోటరీ సభ్యులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోటరీ సభ్యులకు, బీరువా బహుకరించిన సాంబశివరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, రోటరీ క్లబ్ కార్యదర్శి మాదాల సాంబశివరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రోటరీ మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, షేక్ కాజా హుస్సేన్, రోటరీ సభ్యులు తాటి నాగేశ్వరరావు, పెంటాల లక్ష్మయ్య, గాలి గంగాధర్, గ్రామ పెద్దలు, నాగబోయిన సాంబశివరావు పాల్గొన్నారు.

# నేడు వికలాంగులకు ప్రత్యేక క్యాంపు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన వికలాంగులకు పరికరాల గుర్తింపు మంజూరుకు దరఖాస్తులు స్వీకరణకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు మండలంలోని వికలాంగులు సద్విని యోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో వికలాంగులను గుర్తించి అర్హత కలిగిన ప్రతి వికలాంగునికి ప్రభుత్వం ద్వారా పరికరాలు, బ్యాటరీ ట్రైసైకిల్స్,ట్రైసైకిల్స్, చేతికర్రలు, వినికిడి మిషన్లు, బ్లైండ్రాలస్టిక్స్, చక్రాల కుర్చీలు, ఇతర పరికరాలు అందిస్తున్నట్లు అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కృషిచేస్తు న్నారని అందులో భాగంగా వికలాంగుల కోసం ప్రభుత్వం ద్వారా అందించడానికి శిబిరం నిర్వహిస్తున్నట్లు వికలాం గులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు,యుఐడి కార్డు, రెండుఫోటోలు, జిరాక్సు కాపీలు తీసుకురావాలని వికలాంగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు.

# రాయితీపై రైతులకు పురుగుమందులు పంపిణీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ఎఫ్ఎన్ఎస్ పథకం ద్వారా రాయితీపై పురుగు మందు పంపిణీ చేయడం జరుగుతుందని ఏడిఏ కే.బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలోని ముండ్లమూరు వేంపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏడీఏ బాలాజీ నాయక్, వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంట, చిరుధాన్యాల పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్నలో పురుగు ఉధృతిని తగ్గించడానికి లింగాకర్షణ బట్టలు, జిగురు అటలు పెట్టుకోవాలని తెలిపారు. ముండ్లమూరు వేంపాడు గ్రామాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు పురుగుమందులు, లింగాకర్షబట్లను ఎఫ్ఎన్ఎస్ పథకం కింద రాయితీపై పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు టి.శోభారాణి, రైతులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సూరవారిపల్లె గ్రామ సచివాలయాన్ని బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలోని సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బంది ద్వారా జరుగుతున్న జివిఎస్‌డబ్ల్యూఎస్ సర్వే వివరాలను, బయోమెట్రిక్ అటెండెన్స్ అలాగే శానిటేషన్ వివరాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు చేయడం జరిగింది. అనంతరం రానున్న నెలలో పెన్షన్ డిస్ట్రిబ్యూషన్‌కు చేపట్టవలసిన ఏర్పాట్లను గురించి సమీక్షించి సిబ్బందికి సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం సిబ్బందితో ఆయన మాట్లాడుతూ సిబ్బంది అందరూ కూడా సమయాన్ని పాటించి బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు అందించడానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడానికి,ప్రజా సమస్యలను పరిష్కరించడానికి, అశ్రద్ధ లేకుండా బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదర గ్రామంలో కొష్టం దగ్ధం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదర గ్రామంలో కొష్టం దగ్ధమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన యర్రబోలు శేఖర్ రెడ్డికి చెందిన కొష్టం పూర్తిగా అగ్నికి అహుతి అయ్యింది. విద్యుత్ షార్ట్ సార్క్యూట్ వలన మంటలు చెలరేగి దగ్ధం అయినట్లు బాధితుడు తెలిపారు. సుమారు లక్ష రూపాయలు మేర ఆస్థి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు.

## నేటి నుంచి కార్పొరేషన్ రుణ దరఖాస్తులు స్వీకరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని 21 పంచాయతీలలో బీసీ, ఇడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, జనరిక్ మెడికల్ షాపులకు, సంబంధించిన రుణాల మంజూరుకు అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ నెల 30వ తేది గురువారం ఉదయం నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఓబిఎమ్ ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం మీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పశు వైద్యశిబిరంలో గొర్రెలు, మేకలకు చికిత్సలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరులో బుధవారం జరిగిన మెగా పశు వైద్య శిబిరంలో పశు వైద్యాధికారి పి.చిరంజీవితో కూడిన పశు వైద్యం బృందం 3102 గొర్రెలు, మేకలు, గేదలు, దూడలకు, చికిత్సలు చేసి నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. 3000 గొర్రెలు మేకలకు, 57 గేదెలు, ఆవులకు, 45 దూడలకు సంబంధించి ఆయా పోషకులకు ఈ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగమూరు టిడిపి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, ఒంగోలు ఎన్ఎస్పి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, పశు వైద్య సహాయకులు వంశీకృష్ణ, శైలజ, చరణ్ కుమార్, తిరుపాల్, రెహానా, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సిఐని సన్మానించిన గునుపూడి




పొదిలి, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ టి వెంకటే శ్వర్లును బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మైనార్టీ నాయకులు షేక్ యాసిన్, సరైనోడు ఉన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి

### పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు రాఘవయ్య



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు కే రాఘవయ్య కోరారు. బుధవారం పెదారికట్లలో ఫెర్టిలిటి క్యాంప్, పశు ఆరోగ్య శిబిరమును ప్రారంభించి ఆయన మాట్లాడారు. పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. క్రమం తప్పకుండా గొర్రెలు మేకలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ శిబిరంలో 40 దూడలకు నట్టల నివారణ మందును తాగించారు. 30 గేదెలకు గర్భకోశా చికిత్సలు, 22 గేదలకు సాధారణ చికిత్సలు చేసినట్లు పెదారికట్ల పశువైద్యాధికారి డాక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పశు పోషకులు, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

## సిఐ శ్రీకాంత్‌బాబుకు ఘన సత్కారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబును పెద్ద కొత్తపల్లి దర్గా కమిటీ సభ్యులు బృందం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈనెల 26న పెద్దకొత్తపల్లి దర్గా నిర్వహణలో భారీగా ప్రజలు తరలి రావడంతో ఒంగోలు రూరల్ సీఐ. శ్రీకాంత్ బాబు, మద్దిపాడు ఎస్సై. శివరామయ్య పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు. తావు లేకుండా శ్రీకాంత్ బాబు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి దర్గా కమిటీ సభ్యులు బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ మస్తాన్ మాట్లాడుతూ 40 సంవత్సరాల చరిత్రలో పోలీస్ అధికారుల బృందం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా పటిష్టంగా చర్యలు చేపట్టారని పోలీస్ శాఖ పెద్దకొత్తపల్లి దర్గా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపూడి చంద్రబాబు షేక్ మస్తాన్ వలి, షేక్ గౌస్ బాషా, రాజారెడ్డి, ఎస్.కె జమీర్, ఎస్కే చాంద్ బాషా, తదితర బృందం పాల్గొన్నారు.

## పాత మాగులూరులో పొలం పిలుస్తోంది

సంతమాగులూరు మేజర్‌న్యూస్ : మండలంలోని పాతమాగులూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ విజయబాబు అధ్యక్షత వహించారు పంట కోసే విధానానికి సంబంధించిన మెలకువలను వ్యవసాయాధికారి లావణ్య రైతులకు వివరించారు.

## ప్రజలను మరోసారి మోసం చేసిన చంద్రబాబు

### - మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: బూటకపు హామీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిసారి మోసపుమాటలతో గద్దెనెక్కడం అలవాటుగా మారిందని మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈసారి కూడా మోసపుమాటలతో గద్దెనెక్కి 9 మాసాలైందని ఈ తొమ్మిది నెలల్లో దాదాపుగా 1.19లక్షల కోట్లు అప్పుతెచ్చారన్నారు. అయితే ఈ 9నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారో చెప్పాలన్నారు. కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా వివిధ శాఖల్లో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులను తొలగిస్తున్నది నిజంకాదా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాంబాబు ప్రశ్నించారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పుగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను నిర్మించాలని భావించి వాటిల్లో కొన్ని పూర్తిచేసి మరికొన్ని నిర్మాణ దశల్లో ఉంటే వాటిని మీరు మీ అనుచరులకు కట్టబెట్టాలనే ఆలోచనతలో ఆయా నిర్మాణాలను ఆపి మీ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే దుర్మార్గపు ఆలోచన చేసింది మీరు కాదా అన్నారు. మీ నాయకుల కోసం ఇసుక, మద్యం, మట్టి, ఫ్లయాస్ ఇలా దేన్నీ వదలకుండా దోచుకునే ప్రణాళికలు చేశారని విమర్శించారు. 2022 ఎప్రిల్ 5 న అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న మీరు రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని అన్నారని, దీనికి వంతగా పవన్కల్యాణ్, పురంధరేశ్వరి కూడా మీకు వంతపాడారని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారన్నారు. గత ప్రభుత్వంలో అప్పులు చేస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు ఇప్పుడు ఆయన చేసేది అప్పులు కాదా అని రాంబాబు ప్రశ్నించారు. ప్రతి మంగళవారం ఆర్ బిఐ తలుపు కొడుతూనే ఉన్నారన్నారు. ఈ 9 నెలల కాలంలో 1.19 లక్షల కోట్లు అప్పు తెచ్చారని, మరి వేటికి ఖర్చు పెడుతున్నారో అర్థంకావడం లేదని రాంబాబు అన్నారు. ప్రజలను వంచించడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అన్నారు. ఎన్నికల సమయంలో కుప్పలుతెప్పలుగా హామీ ఇచ్చి అధికారం లోనికి వచ్చాక ఏఒక్కటి నెరవేర్చక పోవడంతో ప్రజలు బాబు మాటలు నమ్మి మోసపోయామని అంటున్నారన్నారు. ఇకనైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని అన్నారు. లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ ఆర్థిక చేయూత



మార్కాపురం, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మార్కాపురం శాఖ వారు మార్కాపురం పట్టణంలోని వడ్డే బజార్లో నివసిస్తూ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్న లింగాల నాగరాజు అనే వ్యక్తి కిడ్నీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉన్నాడు. అతని వైద్యఖర్చుల నిమిత్తం మానవతా ఫౌండర్ రామచంద్రా రెడ్డి, జిల్లా మానవతా శాఖ, కనిగిరి మానవతా శాఖ, మార్కాపురం మానవతా సహకారంతో రూ.46500లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా చొరవ చూపిన మానవతా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావుకి మానవతా మార్కాపురం శాఖ తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి, అధ్యక్షులు ఎలిసెట్టి చలమయ్య, సెక్రటరీ గుంటక చెన్నా రెడ్డి, డైరెక్టర్ బోర్డ్ మెంబెర్స్ పి.వి.కృష్ణారావు, ఆర్‌కె జె.నరసింహం, కే.చెన్నకృష్ణ, పి.శైలజ అతనికి డబ్బులు అందజేసి మానవతతో పరామర్శించి అతని సహాయం అందజేశారు.

## నేడు మడియాలమ్మ తల్లి పండుగ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గరికి మిట్ట వద్ద ఉన్న కోనేటి కుంట వద్ద వెలిసిన శ్రీ మడియాలమ్మ తల్లి పండుగ ప్రతి సంవత్సరం జనవరి 30వ తారీఖున జరుగును రజక కులస్తులందరూ కలిసి ఊరేగింపుగా అమ్మవారికి పొంగళ్ళు పట్టు వస్త్రాలు సమర్పించుకోవడం జరుగుతుంది. పండగ రోజు మధ్యాహ్నం అమ్మవారి గుడి దగ్గర అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించబడును. ప్రతి ఒక్కరి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. చీమకుర్తి పట్టణ రజక వృత్తిదారుల సంఘం కోరారు.



## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఏడి డాక్టర్ ఎస్.నాగభూషణం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు ఆరోగ్య శిభిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని నాగులుప్పలపాడు పశు వైద్యశాల ఏడి డాక్టరు ఎస్. నాగభూషణం పేర్కొన్నారు బుధవారం మండలంలోని ఉప్పుగుండూరువలో ఏర్పాటు చేసిన పశ ఆరోగ్య శిభిరాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ తగిన నిదులు కేటాయించి వారి ఆర్ధికాభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. అందులోభాగంగా గోకులం షెడ్లు మంజూరు చేయడంతో పాటు ఉచిత ఆరోగ్యశిభిరాలు ఏర్పాటు చేసి పశవులకు వివిద వ్యాదులకు సంబందించి పరిక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరుగుతుందనన్నారు. నట్టల నివారణ ,పశుగ్రాసాలసాగు, పశుభీమాపధకం తదితర అంశాలపై అవగాహణ కల్పించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా జనవరి 20 వతేది నుండి 31 వ తేది వరకు గ్రామాల్లో పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం 150 పశువులకు గర్బకోశ వ్యాదులు చూడి పరిక్షలు నిర్వహించారు. 5 వేల గొర్రెలు 150 పశువులు, 50దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు. అదే విదంగా చేకూరపాడు, దాసరివారి పాలెం తదితరగ్రామాల్లో ఆయా ఆస్పత్రి పరిదిలోని డాక్టర్లు ఆరోగ్య శిభిరాలు నిర్వహించి పశువులకు వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందచేశారు. నట్టలనివారణ మందు త్రాగించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు జాస్మిన్, లావణ్య, వెంకట సురేఖ, అనురాధ, వివిదగ్రామాల పశువైద్యశాలల సిబ్బంది పాడిరైతులు పాల్గొన్నారు.

## పశుపోషణలో మెళకువలు అవసరం : సర్పంచ్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: పశుపోషణలో మెళకువులు పాటిస్తే అధిక పాల దిగుబడి సాధ్యమని దోసకాయలపాడు గ్రామ సర్పంచ్ కోట శివలక్ష్మి పేర్కొన్నారు. తూర్పు గంగవరం పశు వైద్యాధికారి ఎమ్.రాంబాబు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండాలంటే నట్టల నివారణ మందు తాగించాలన్నారు. .అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల మిషన్ కింద ఖనిజ లవణ మిశ్రమాన్ని పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట వెంకటరామి రెడ్డి, గ్రామ పశు వైద్య సిబ్బంది అంకయ్య, మస్తాన్ ఖాన్, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఏలూరులో పశు ఆరోగ్య శిబిరం

### గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు

### దూడలకు చూడి పరీక్షలు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరులో బుధవారం పశు ఆరోగ్య శిబిరాన్ని ఉన్నగురువాయపాలెం పశువైద్యాధికారి మంచికల మణిశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల్లో బొబ్బ నివారణ టీకాలు వేయడం, దూడలకు చూడి పరీక్షలు చేయటం జరిగిందన్నారు.అనారోగ్యానికి గురైన పశువులని, తిరగ కట్టే పశువుల ని పరీక్షించి తగు వైద్యం నిర్వహించారు. గొర్రెలు, మేకలకు, దూడ లకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.